న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన హారిక

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



వరంగల్ జిల్లా మూడవ అదనపు జ్యూడిసియల్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హారికకు వరంగల్, హన్మకొండ జిల్లాలకు చెందిన న్యాయవాదులు శుక్రవారం పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లందుకు చెందిన హారిక కేయూ న్యాయ కళాశాలలో ఎల్ఎల్‌బీ, ఓయూ న్యాయ కళాశాలలో ఎల్ఎల్ఎం పూర్తిచేసి న్యాయవృత్తిపై మక్కువతో కష్టపడి చదివి జడ్జిగా ఎంపికై వరంగల్ జిల్లా కోర్టులో నియామకమయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాదులను ఉద్దేశించి జడ్జి హారిక మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులు వృత్తిపై మక్కువతో చదివి ఉన్నత పదవులు అధిరోహించాలని, సమాజ నిర్మాణంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషిం చాలన్నారు. న్యాయమూర్తిని కలిసినవారిలో కూనూరు రంజిత్ గౌడ్, సాయిని నరేందర్, ఎగ్గడి సుందర్ రామ్, దండు మోహన్, శ్రవణ్ చంద్ర, నవ్య, పద్మ, గీత, మధుసూదన్, అక్రమ్, శ్రీకాంత్, హరీష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు న్యాయం చేస్తాం ...
ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తాం : మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-డెస్క్

కాకతీయ యూనివర్సిటీలో జరిగిన అవకతవకలను గుర్తించి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూస్తామని రాష్ట్ర ఐ టీశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్ర వారం వరంగల్ నగర పర్యటనకు విచ్చేసిన మంత్రి కాజీపేట మండలం మడికొండలో ఏర్పాటుచేసిన క్వార్దంట్ ఐటీ కంపెనీ ప్రారంభోత్సవానికి హాజరుకాగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థు లు కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కాకతీయ యూనివర్సిటీలో ఇటీవల జరిగిన విద్యార్థి నియామకాల అవకతవకలపై విద్యార్థులకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి విద్యార్థులకు తగిన న్యాయం చేస్తామని, వారం రోజుల సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఆయనకు ఆశా వర్కర్లు వారి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఆశా వర్కర్ల సమస్యల అతి త్వరలోనే పరిష్కరిస్తామని, వారు రోడ్లపైకి వచ్చి ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపట్టవద్దని తెలిపారు.

ఎన్నికల కోసం వచ్చే నాయకులను నమ్మవద్దు

- రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి తారక రామారావు



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల కోసం వచ్చే నాయకులను నమ్ముతారా సంక్షేమ పథకాలను ఇచ్చే నాయకులను నమ్ముతారా తొందరపడవద్దు అని మంత్రి కేటీఆర్ ప్రజలకు హితవు పలికారు. వరంగల్ జిల్లా వరంగల్ వాకింగ్ గ్రౌండ్లో సంక్షేమ సభను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. మంత్రి కేటీఆర్ సాయంత్రం 3:30 గంటలకువస్తారని ముందస్తు గానే సభాస్థలికి లబ్దిదారులతో పా టు ప్రజలు చేరుకున్నారు. కానీ సుమారు సాయంత్రం 4:50 నిమిషాలకు కేటి అర్ ఆలస్యంగా చేరుకున్నారు. సుమారుగా 20 నిమిషాల్లో ప్రసంగం పూర్తిచేశారు. సంక్షేమ సభను ఉద్దేశించి మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కేసీఆర్, గెలిచేది కేసీఅర్, సంక్షేమ పథకాలు ఇచ్చేది కేసీఆర్ అన్నారు. ఎప్పుడు కనపడని వారు ఎన్నికలకోసం వస్తా రు. వారిని నమ్మవద్దన్నారు. 70ఏళ్లలో ఎవరు ప్రవేశపెట్టలేని దళిత బంధు, కేసీఆర్ అమలు చేశారని అన్నారు. తూర్పులో 2800 డబుల్ బెడ్ రూములు, మైనారిటీ, బీసీబంధు, పంటనష్టం ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 13.5 లక్షల ఆడ బిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదీముభారక్ పథకాలు అందజేసి పెళ్ళిలు చేపించిన ఘనత కేసీఆర్ కే ఉన్నదని అన్నారు.

3101 మంది గుడిసెవాసులకు పట్టాలు ఇస్తున్నామన్నా రు. కేసీఆర్‌ను చూసి కేసీఆర్ కంటే ఎక్కువ సంక్షేమం పథకాలు ఇస్తామని కొంతమంది ముందుకు వస్తున్నారు. 60 ఏళ్లలో సాగు, తాగునీరు ఇవ్వని వాళ్ళు ఇప్పుడు ఇస్తామంటే నమ్ముతామా ? తొందరపడ వద్దు అన్నారు. 43 వేల కోట్ల ఖర్చుపెట్టి నీళ్ల ఇచ్చిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాక ముందు రూ.200లు ఉంటే తెలంగాణ వచ్చినంక రూ .2 వేలు పెన్షన్ ఇస్తున్నామన్నారు. ఆనాడు కాంగ్రెస్‌వాళ్లు కరెంటు, తాగు, సాగు నీరు, కడుపు నిండా సంక్షేమ పథకాలు ఇవ్వలేదన్నారు.

నిరాశతో వెనుదిరిగిన లబ్దిదారులు ....

మంత్రి కెటిఆర్ సాయంత్రం మూడున్నరకు వస్తారని ముందస్తుగానే సభాస్థలికి ప్రజలు చేరుకున్నారు. కానీ సుమారు సాయంత్రం 4:50 నిమిషాలకు కేటీఅర్ చేరుకొనే సరికి ప్రజలు నీరసంగా ఉన్నారు.సంక్షేమ పథకాలు ఇస్తామని సభ స్థలికి ప్రజలను తరలించి, చివరకు సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందజేయక పోయేసరికి తీవ్ర నిరాశతో వెనుదిరిగారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గిరిజన, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్, మండల వైస్ చైర్మన్ బండ ప్రకాష్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, పసునూరి దయాకర్, కుడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





విభజన హామీల అమలులో కేంద్రం విఫలం మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర విభజన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మా త్యులు కల్వకుంట్ల రామారావు తెలిపారు. శుక్రవారం కేటీఆర్ వరంగల్ పర్యటన సందర్భంగా హనుమకొండ జిల్లా పబ్లిక్ గార్డెన్స్ వద్ద తెలంగాణ విభజన హామీల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వినోద్ లోక్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన విభజన మహా దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పునర్విభజన చట్టంలో పొందుపరిచిన కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ వంటి ప్రధాన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం అమలకు చేయకపోవడం తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని విమర్శించారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు రావలసిన వాటాల్లో కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ప్రతీ విషయంలో మొండి చేయి చూపిస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ ప్రాంతానికి సెంట్రల్ మైనింగ్ యూనివర్సిటీ నూతన రైల్వే మార్గాల ఏర్పాటు భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు జాతీయ హోదా ఐటీఐఆర్ ప్రాజెక్టును, సమ్మక్క సారలమ్మ మహా జాతరకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విభజన హామీల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వినోద్ లోక్ నాయక్ మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీ పై ప్రధాన మంత్రి ప్రకటన కేవలం ఎన్నికల స్టంట్ లో భాగమేనని కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఏ ఒక్క విభజన అంశం మీద ఎందుకు నోరు విప్పలేదని విరుచుకుపడ్డారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం విభజన హామీలపై సానుకూల స్పందన చేయకపోతే ఢిల్లీ పీటలు కదిలించేలా పోరాటాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు.

ఈ విభజన మహాదీక్షకు కేటీఆర్‌తోపాటు బిఎస్పి నాయకులు కన్నం సునీల్,మాదారపు రవికుమార్, సీపీఎం నాయకులు చక్రపాణి, ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ నాయకులు రవీందర్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మురళి నాయక్, గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు భాస్కర్ నాయక్, సామాజిక న్యాయ సమితి అధ్యక్షులు సాంబయ్య తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విభజన హామీల సాధనసమితి రాష్ట్ర నాయకులు దేవోజి నాయక్, భూక్య హుస్సేన్, బానోత్ సునీల్ నాయక్,రవీందర్, మాలోత్ వెంకన్న, రవి నాయక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించండి

- మంత్రి కేటీఆర్‌కు సీఐటీయూ వినతి



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం సమర్పించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో శనివారం పర్యటించిన మంత్రి కేటీఆర్ ను సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో కలుసుకొని వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్రనాయకులు మాధవి, సింగరపు బాబు, ఆశ వర్కర్ నాయకురాలు రాణి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఖోఖో జట్టు కోచ్‌గా రాంబాబు

నవతెలంగాణ-నెక్కొండ



తమిళనాడు రాష్ట్రంలోని హుసూర్‌లో అక్టోబర్ 6 నుంచి జరుగు ఖేలో ఇండియా లీగ్ ఖోఖో సబ్ జూనియర్ జాతీయస్థాయి ఖోఖో పోటీ ల్లో సూరిపల్లి జెడ్పీహెచ్ఎస్ పీడీ కోట రాంబాబు రాష్ట్ర ఖోఖోజట్టు కోచ్‌గా ఎంపికయ్యారు. సూరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తు కోట రాంబాబు తెలంగాణ రాష్ట్ర బాలికల ఖోఖో జట్టు కోచ్‌గా ఎంపిక చేసినట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్ తెలిపారు. పీఈటి రాంబాబును హెచ్ఎం పరమేశ్వర్, సర్పంచ్ సింగారపు గీత భాస్కర్, ఎంపీటీసీ మాదాటి శారద శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ పరకాల వెంకట మల్లు, ఉపాధ్యాయ బందం శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

సకలజనుల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన

- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-దామెర

సకలజనుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రూపాయలు 2 కోట్ల 13 లక్షలతో నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరంరూ.20 లక్షలతో నిర్మించిన మహిళా భవనాన్ని లాదెళ్ల గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన మహిళాభవనాన్ని ప్రారంభించారు. తదనంతరం దామెరలో మాట్లా డుతూ పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా సామాన్య మానవునికి సైతం అందుబాటులో ఉండేవిధంగా మండలాలను ఏర్పాటు చేసి మండలాలకు పక్కభవనాలనుముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మిస్తున్నారని అన్నారు. రాష్ట్రం లోని మహిళలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు మహిళలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి మహిళా భవనాలను నిర్మిస్తూ వారిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తున్నారని అన్నారు.

పంట నష్ట పరిహారం చెక్కుల పంపిణీ

గత మార్చి నెలలో కురిసిన అకాల భారీ వర్షాలకు పంట నష్టపోయిన 1583 మంది రైతులకు రూ.1,36,63,400లు వి లువ చేసే నష్టపరిహారం చెక్కులను స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పంపిణీ చేశారు. రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు రైతులకు నష్ట పరిహారం చెక్కులు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. రైతు పక్షపాతి రైతు కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు .అందుకే గత ప్రభుత్వాలు వ్యవసాయం దండగ అంటే రైతులకు అండగా నిలిచి వ్యవసాయాన్ని పండుగల నిర్వహించేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంపీడీవో కాసర్ల రవీందర్, ఏవో శ్రీనివాస్, ఎంపీపీ కాగితాల శంకర్ ,జెడ్పిటిసి కల్పనా కష్ణమూర్తి, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకష్ణ , ఎంపీటీసీ పోలం కపాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి, తదితర నాయకులు అధికారులు కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి



నవతెలంగాణ-వరంగల్

ఆశ వర్కర్ల కు రూ.18 వేల వేతనం ప్రభుత్వం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. ఎంజీఎం కూడలిలో శుక్రవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏజెన్సీలో గత 32 ఏళ్లుగా, మైదాన ప్రాంతంలో గత 18 ఏళ్లుగా రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు పనిచేస్తున్నారాన్నారు. ప్రభుత్వం నిర్వహించిన అనేక శిక్షణలుపొంది రిజిస్టర్స్‌రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పనిచేయడంతో పాటు బీపీ, షుగర్ తదితర అన్నిరకాల జబ్బు లను గుర్తిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారన్నారు. గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలకు ఇతర ప్రజలకు సేవలు అందిస్తున్నారు. కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారని అన్నారు. డబ్ల్యూహెచ్‌వో ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్, అని ఆశ వర్కర్లలకు అవార్డులు కూడా ప్రకటించారు. కానీ ఆశలకు మాత్రం నేటికీ రూ. 18 వేల వేతనం నిర్ణయం లేకపోవడం వలన అన్యాయానికి గురవుతున్నారని మండిపడ్డారు. ప్రతిరోజు ఉదయం 9 నుండి సాయంత్రం 5గంటల వరకు సబ్ సెంటర్స్, బస్తీ దవాఖానల్లో పని చేయాలని ఆశలకు ప్రభుత్వం చెపుతున్నదనీ, ఇంత పనిచేస్తున్న ఆశలకు కేవలం రూ.9750 లు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుందని, ఇవి కూడా అందరికీ రావడం లేదు ఒక వైపు పనిభారం పెంచుతున్నారని, నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, వెంటనే వేతనంపెంచి ఈఎస్ఐ, పీఎఫ్, శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధతం చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకురాలు మాధవి, జిల్లా కోశాధికారి సింగారపు బాబు, జిల్లా సహాయ కార్యదర్శి సాజియా, రాణి వజ్ర, పద్మ, వనమాల, శ్రీదేవి, పూల, రాధిక, సునీత, రాజేశ్వరి, సీఐటీయూ జిల్లా నాయకులు ప్రభాకర్, ఉపేందర్, యాకూబ్‌పాషా, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- మట్టెవాడలో లాంఛనంగా సీఎం అల్పాహార పథకం ప్రారంభం



నవతెలంగాణ-మట్టెవాడ

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పూర్తిగా ఆహారం అందించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టారని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అల్పాహార పథకం పేద పిల్లలకు వరమని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పౌష్టికాహారం అందించే లక్ష్యంగా తెలంగాణ వ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. భావితరాలు బాగుంటాయనేది సీఎం కేసీఆర్ ఆశ, ఆశయమని ఆరోగ్యవంతమైన తెలంగాణతోపాటు మంచి విద్య అందించడమే సర్కార్ లక్ష్యంగా అల్పాహార పథకానికి సీఎం కేసీఆర్ రూపుదిద్దారన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ముందు చూపుతో ఆలోచన చేస్తున్నారని ఇప్పటికే మనఊరు మనబడి, మనబస్తీ మనబడిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి గొప్పగా తీర్చిదిద్దారని నేడు మరో బహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలు తరగతి గదిలో ఆకలిని నివారించి పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం కోసం ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, పిల్లలందరూ పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండి చదువుపైన ఏకాగ్రతతో మంచి పౌష్టికాహారం తీసుకుంటే వారికి భవిష్యత్తు కూడా బాగుంటుందన్నారు.

కెసిఆర్ అమ్మలపొద నుంచి వచ్చిన ఈ పథకం భవిష్యత్ తరాలను గొప్పగా ఆరోగ్యవంతంగా ఉండే పథకం అన్నారు. తాను అల్పాహారం మెనూ చూశానని చాలా బాగుందని విద్యార్థుల కోరిక మేరకు మరేమైనా ఇతర అల్పాహారం కావాలనుకుంటే ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వాసంతి,కార్పొరేటర్ ఆకుతోట తేజస్విని శిరీష్, ప్రభుత్వ అధికారులు పాఠశాల యాజమాన్యం డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు హాజరయ్యారు.

గ్రేటర్ వరంగల్ వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు

- సర్క్యులర్ కాపీని సిక్స్‌మెన్ కమిటీకి అందించిన మంత్రి కేటీఆర్



నవతెలంగాణ- హన్మకొండ

హౌజింగ్ సొసైటీల్లో సభ్యత్వం లేని నగర పరిధిలోని అర్హతగల వర్కింగ్ జర్నలిస్టులకు సొంతింటి స్థలం అందించేందుకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ జర్నలిస్టుల యూనియన్ల నేతల భాగస్వామ్యంతో ఏర్పడ్డ సిక్స్‌మెన్ కమిటీ, చేస్తున్న పనిని ఆయన అభినందించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు అందించేందుకు ధడ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్రమంత్రి కేటీఆర్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు సొసైటీలలో లేని అర్హులైన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం హసన్‌పర్తి మండలం మడిపల్లిలో కే టాయించిన 13ఎకరాల స్థలానికి సంబంధించి సర్క్యులర్ కాపీని సిక్స్‌మెన్ కమిటీ సభ్యులకు ఆయన అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌కు గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, సిక్స్‌మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్.లెనిన్, కో-కన్వీనర్ బొక్క దయాసాగర్, సభ్యులు గడ్డం రాజిరెడ్డి, మస్కపురి సుధాకర్‌లు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎంఎల్‌సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌లను కొంతకాలంగా ఇళ్ల స్థలాలు అందించాల్సిందిగా సిక్స్‌మెన్ కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. శుక్రవారం మంత్రి కేటీఆర్ తో భూకేటాయింపు ఉత్తర్వులు తీసుకోవటం వల్ల ఎంతోకాలంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న చిరకాలకోరిక త్వరలో నెరవేరబోతోందని కమిటీ హర్షం వ్యక్తం చేసింది. త్వరలోనే సర్క్యులర్‌పై వెంటనే జీవో విడుదల చేయాలని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌ను సిక్స్ మెన్ కమిటీ విజ్ఞప్తి చేసింది. వారి విజ్ఞప్తికి మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. సీసీఎస్ఏతో మాట్లాడతా నని చెప్పారు. భూమి ఇప్పించేందుకు కషిచేసిన ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం పెద్దమనసుతో తన నియోజకవర్గ పరిధిలోని స్థలం అందించిన వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వర్ధన్నపేట ఎంఎల్ఏ ఆరూరి రమేష్ కు సిక్స్ మెన్ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. కలెక్టర్ సిక్తాపట్నాయక్, అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, రెవెన్యూ అధికారులకు, ఇందుకోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

భూకేటాయింపునకు సంబంధించిన విషయంపై అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు స్థలాలు అందించే ఏర్పాట్లపై త్వరలోనే సిక్స్‌మెన్ కమిటీ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తుందని సిక్స్‌మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్ లెనిన్ ప్రకటించారు.

ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్
- మడికొండలో ఐటీ కంపెనీ ప్రారంభోత్సవం



నవతెలంగాణ-డెస్క్

రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నూతనంగా ఐటీ కంపెనీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని హైదరాబాద్ తర్వాత అభివద్ధి చెందుతున్న వరంగల్ నగరంలో సైతం ఐటి కంపెనీలను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. కేటీఆర్ శుక్రవారం వరంగల్ నగర పర్యటనలో భాగంగా కాజీపేట మండలం మడికొండలో నూతనంగా ఏర్పాటు చేసిన క్వాడ్రెంట్ ఐటీ కంపెనీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు అంతస్తుల భవనంలో 2000 మంది యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఏర్పాటు క్వాడ్రెంట్ ఐటీ కంపెనీ యాజమాన్యానికి కతజ్ఞతలు తెలిపారు. ప్రతిభ అనేది ఎవరి సొత్తు కాదని ప్రతి ఒక్కరిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి యువత ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. దేశం డిజిటల్ రంగంలో ముందుకు వెళుతుందని దేశ జనాభాలో 50 శాతం ఉన్న యువత దేశ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రపంచ దేశాలతో భారతదేశం పోటీ పడుతుందంటే అందుకు యువతే కారణమన్నారు. దేశం ప్రపంచాన్ని శాసించే దిశగా ముందుకు వెళుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో ఐటీ కంపెనీలను రాష్ట్రంలో నెలకొల్పడమే కాకుండా, ప్రతి జిల్లాలో ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసే విధంగా ఐటీ కంపెనీలను ఆహ్వానించడం జరుగుతుందన్నారు. అందులోభాగంగా 8 కంపెనీలను ఆహ్వానించగా ఐదు కంపెనీలు పూర్తయి యువతకు ఉద్యోగాలు కల్పిస్తూ, మరొక మూడు కంపెనీల అతి త్వరలో ప్రారంభం కానున్నాయన్నారు.

క్వాడ్రెంట్ కంపెనీ బృందమైన వంశీ రఘు, వర్ధన్ లు వరంగల్ నగరంలో బ్రాంచ్‌ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. విదేశాలలో ఉండే యువత ముందుకు వచ్చి రాష్ట్రంలో మరికొంతమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కొరకు కంపెనీలు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన సాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. వరంగల్ నగరానికి అతి త్వరలో మామునూరు విమానాశ్రయ పనులు ప్రారంభమవుతాయని, హై స్పీడ్ రైలు సైతం ప్రారంభించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాదు లాంటి నగరాలకు తక్కువ సమయంలో చేరుకోవచ్చు అన్నారు. ప్రజలందరూ బాగుంటేనే రాష్ట్రం దేశం బాగుంటుంది అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సాగిస్తున్నారన్నారు. భవిష్యత్తులో మరిన్ని కంపెనీలను ఆహ్వానించి యువతకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యులు బండ ప్రకాష్, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్,దాస్యం వినయ్భాస్కర్, ఎంపీ పసునూరి దయాకర్, జిల్లా కలెక్టర్ స్కిక్త పట్నాయక్, నగర పోలీస్ కమిషనర్ ఏవి.రంగనాథ్, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్‌బాషా, నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు.

బస్తీ దవాఖాన ప్రారంభం

కాజీపేట మండలం దర్గా కాజీపేట ప్రగతి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్య సదుపాయాలు కల్పించడం కొరకు నూతనంగా బస్తీ దవాఖాన ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, నగర మేయర్ గుండు సుధారాణి, రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, కలెక్టర్ సిక్తాపట్నాయక్, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సాంబశివరావు, వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ గీత లక్ష్మి, డాక్టర్ హిమబిందు, బస్తీ దవాఖాన వైద్యాధికారి డాక్టర్ వివేక్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో ప్రసాద్, డిపిఎన్వెచ్ఎం శ్రీనివాస్, ఆఫ్తాల్మిక్ అధికారి రవీందర్‌రెడ్డి, భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వంగ సునీతయాదవ్‌కు కేటీఆర్ చేతుల మీదుగా గృహలక్ష్మి మంజూరు పత్రం పంపిణీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్ర మంత్రివర్యులు ఐటీ మున్సిపల్ శాఖ మంత్రివర్యులు తారక రామారావు శుక్రవారం రోజున వరంగల్హనుమకొండ, వివిధ అభివద్ధి పనుల శంకుస్థాపనకు విచ్చేసిన మంత్రివర్యులు వారి చేతుల మీదుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ,ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సమక్షంలో గహలక్ష్మి మంజూరి పత్రం అందుకున్న 4వ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జీ వంగ సునీత యాదవ్ సందర్భంగా కతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని బహుజనసమాజ్‌పార్టీ హుస్నాబాద్‌ని యోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు అన్నారు. మండలంలోని ముల్కనూర్ బస్టాండ్ కూడలివద్ద ఆశా కార్యకర్తలు చేస్తున్న సమ్మె నిరసన దీక్ష 12వరోజుకు చేరుకోగా బీఎస్పీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఆశా కార్యకర్తలతో అధిక పనులు చేయిస్తూ కనీస వేతన ఇవ్వకపోవడం బాధాకరమన్నారు తెలంగాణ వస్తే బతుకులు బాగుపడతాయి అనుకుంటే అందుకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఎనగందుల శంకర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు పులి నీరజ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను విస్మరించిన పాలకులు

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు విద్యా వ్యవస్థను విస్మరించారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట మిత్ర కన్వెన్షన్ హాలులో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేఖరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక, సైద్ధాంతిక రాజకీయ శిక్షణ తరగతుల గోడ పత్రికలను విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను పూర్తిగా విస్మరించాయని, ఈ నెల 17, 18, 19వ తేదీల్లో హన్మకొండ జిల్లా హసన్‌పర్తిలో జరగనున్న ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్య, వైజ్ఞానిక, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ తరగతులను విద్యార్థి లోకం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తూ విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్య కాషాయీకరణ, విద్య ప్రైవేటీకరణ చేస్తూ నూతన జాతీయ విద్యా విధానాన్ని (ఎన్ఇపి) తీసుకొచ్చి విద్యావ్యవస్థ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదన్నారు. పరీక్షల నిర్వహణలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని, గ్రూప్-1 పరీక్షలు రెండు సార్లు రద్దు కావడం టీఎస్‌పీఎస్‌సీ రాష్ట్ర ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనమన్నారు. నేటి నుంచి ప్రారంభించిన బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ రాష్ట్ర వ్యాప్తంగా 26370 ప్రభుత్వ పాఠశాలు ఉంటే కేవలం 119 పాఠశాల్లో ప్రారంభించడం ఎన్నికల ఎత్తుగడే తప్ప విద్యార్థులపై నిజంగా చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గత ఎన్నికలహామీ అయిన కేజీ నుండి పీజీ వరకు ఉచిత నిర్బంధ విద్య ఇప్పటికీ అమలు కాలేదన్నారు. అదేవిధంగా ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తుందని అందుకే ప్రైవేట్ యూనివర్సిటీలను తీసుకు రావడం జరిగిందన్నారు. సమస్యల నిలయాలుగా కాకతీయ యూనివర్సిటీ నెలకొని ఉందన్నారు. ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ఈ నెల 17, 18, 19 తేదీల్లో మిత్ర ఏసీ కన్వేషన్ హాల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల్లో చర్చించి భవిష్యత్ విద్యార్థి ఉద్యమ కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్, బాషబోయిన సంతోష్, వరంగల్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ నాయక్, జిల్లా నాయకులు కసరబోయిన రవితేజ, వేల్పుల చరణ్ యాదవ్, నాయకులు సవారి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ క్యాంపస్‌లో స్కోపస్ ఇండెక్స్ 5వ అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి ఎర్రగట్టు గుట్ట వద్ద గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో స్కోపస్ ఇండెక్స్ 5వ అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ అంతర్జాతీయ సదస్సు 'కంప్యూటర్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్ (ఐసి3 టీ2023)'పై నిర్వహించ బడుతుందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి తెలిపారు. ఈ సదస్సులో 400 పై చిలుకు రీసెర్చ్ పేపర్ లు రిజిస్ట్రేషన్ కోసం పంపగా అందులో 70ప్రామాణిక పరిశోధన పత్రాలను ఎంపిక చేశారు. ఇట్టి పరిశోధన పత్రాలను 8 ట్రాక్స్‌లలో రిసెర్చర్స్ ప్రెసెంట్ చేయనున్నారని కాన్ఫరెన్స్ చైర్‌అండ్ కన్వీనర్ ప్రొఫెసర్, డాక్టర్ బి.రమాదేవి వెల్లడించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం (ఈసిఈ), కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) వారు కంప్యూటర్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్ (ఐసీ3టీ-2023)పై 5వ స్కోపస్ ఇండెక్సింగ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌ను అక్టోబర్ 6-7, 2023లో నిర్వహిస్తోందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ స్ప్రింగర్ ఆమోదించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్(ఐసి)అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. కె.అశోక రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం.కోమల్‌రెడ్డి, అకడమిక్ అండ్ రీసెర్చ్ కోఆర్డినేటర్, ప్రొఫెసర్ ఆర్వీ చలం, కాన్ఫ రెన్స చైర్ అండ్ కన్వీనర్ ప్రొఫెసర్, డాక్టర్ బి. రమాదేవి, ప్రోగ్రామ్ చైర్ అండ్‌హెడ్, ఈ సి ఈ విభాగం, డాక్టర్ ఎం.రాజు, కో ఆర్డినేటర్స్ గా డాక్టర్ కె. రాముడు డాక్టర్ కె సౌజన్య, కో ఆర్డినేటర్స్ అబ్దుల్ ముఖీమ్ అండ్ సి హెచ్ పవన్ కుమార్, ఈసి ఈ విభాగం సీనియర్ ప్రొఫెసర్, డాక్టర్ జి. రఘోత్తమ్‌రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ హెడ్ పీఎస్‌డీ డాక్టర్ డి.ప్రభాకరాచారి, అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నగరంలో మంత్రి కేటీఆర్ సుడిగాలి పర్యటన



- పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ, వరంగల్ నగరాల్లో రాష్ట్ర ఐటి, పురపాలక, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ సుడిగాలి పర్యటన జరిపారు. శుక్రవారం 10.40 గంటలకు హెలికాప్టర్‌లో హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానానికి విచ్చేసిన మంత్రి కేటీఆర్ టూరిజం శాఖ బస్సులో నగరమంతా పర్యటించారు. సాయంత్రం 6.05 గంటలకు పర్యటన ముగిసింది. మంత్రి కేటీఆర్ మామునూరు ఏయిర్‌పోర్ట్‌కు చేరుకొని హెలికాప్టర్‌లో తిరుగుప్రయాణమై వెళ్లిపోయారు. తొలుత మంత్రి కేటీఆర్ కాజీపేట బంధం చెరువు వద్ద ప్రగతినగర్‌లో రూ.48 కోట్లతో నిర్మించిన 15 ఎంఎల్‌డి సామర్థ్యం కలిగిన సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. రూ.30 లక్షలతో నిర్మించిన నిట్ జంక్షన్ అభివృద్ధి కార్యక్రమంతో పాటు బస్తీదవాఖానను ప్రారంభించారు. అనంతరం మడికొండలో రూ.40 కోట్లతో నిర్మించిన క్వాడ్రంట్ ఐటి టెక్నాలజీ కంపెనీని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. హన్మకొండలో రూ.10 కోట్లతో నిర్మించిన ఆర్ అండ్ బి గెస్ట్‌హౌజ్‌ను ప్రారంభించారు. 'కుడా' ఆధ్వర్యంలో రూ.56 కోట్లతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులను, రూ.100 కోట్లతో నిర్మించిన టిఎస్ఐఐసి ద్వారా చేపట్టిన పనులను మంత్రి ప్రారంభించారు. అలంకార్ జంక్షన్‌లో రూ.30 లక్షలతో నిర్మించిన జంక్షన్ అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. రూ.9 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన ల్యాండ్రోమాట్, ట్రాన్స్‌ఫర్ స్టేషన్, స్మార్ట్ లైబ్రరీలను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.332 కోట్లతో నిర్మించ తలపెట్టిన టియుఎఫ్ఐడిసి, స్మార్ట్ సిటీ పథకాల కింద చేపట్టనున్న భద్రకాళిబండ్ సస్పెన్షన్ బ్రిడ్జి, మ్యూజికల్ ఫౌండేన్, ప్లానిటోరియం అభివృద్ధి పనులు, ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే మున్నూరు కాపు సంక్షేమ భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. రంగంపేటలో పోలీసు భరోసా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. హన్మకొండ పద్మాక్షి రోడ్డులో నిర్మించిన రజక భవన్‌ను మంత్రి ప్రారంభించారు.

పదేళ్లలో హైద్రాబాద్, వరంగల్‌కు తేడా వుండదు..

వచ్చే పదేళ్లలో హైద్రాబాద్, వరంగల్ నగరాలకు మధ్య తేడా వుండదని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం హన్మకొండ జిల్లాలోని మడికొండలో క్వాడ్రన్ సాఫ్ట్‌వేర్ కంపెనీని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే 9ఐటి హబ్‌లను నిర్మించామన్నారు. హైదరాబాద్ కాకుండా ద్వితీయశ్రేణి నగరాలకు ఐటిని విస్తరించడం జరుగుతుందన్నారు. ఐటి రంగం భవిష్యత్తు టైర్ 2 నగరాలదేనన్నారు. ఏపిలోనూ ఐటి సంస్థలు పెట్టుబడి పెట్టాలని ఎన్ఆర్ఐలను మంత్రి కోరారు. ఇందుకు జగనన్నకు చెప్పి జాగ ఇప్పిస్తానన్నారు. బెంగుళూరు ఐటి రంగంలో 40 శాతం తెలుగువాళ్లేనన్నారు. ఉన్నచోటే మన యువతకు ఉపాధి దక్కుతుందన్నారు. కులం, మతం పేరిట కొట్టుకోవడం, చంపుకోవడం మానాలన్నారు. క్వాడ్రంట్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో 500 మందికి ఉపాధి అవకాశాలివ్వడం అభినందనీయమన్నారు. ఈ సంస్థ సిఇవో వంశీరెడ్డి, రాము, భాస్కర్‌లను మంత్రి కేటీఆర్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, చీఫ్‌విప్ దాస్యంవినయ్‌భాస్కర్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే అరూరి రమేష్, కలెక్టర్ సిక్తా పట్నాయక్, పోలీసు కమిషనర్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యార్థులకు వరం సీఎం అల్పాహార పథకం

- మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్



నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ ప్రభుత్వ విద్యార్థులకు వరం ముఖ్యమంత్రి అల్పాహార పథకం అని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌లు అన్నారు. శుక్రవారం నుండి ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రాథమిక ప్రాక్టీసింగ్ పాఠశాలలో గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు గిరిజన మహిళా సంక్షేమ అభివృద్ధి శాఖ మాత్యులు సత్యవతిరాథోడ్, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌లు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ పిల్లలకు పోషకాహార లోపం తగ్గించడానికి ఆరోగ్యవంతంగా పిల్లలు తయారవుకోవడానికి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించారని దీనివల్ల విద్యార్థుల నమోదు పెరిగి మరింతగా చదువుపై శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుందని నియోజకవర్గానికి ఒక పాఠశాలను తీసుకొని ప్రారంభించడం జరిగిందని దసరాసెలవుల తర్వాత అన్ని పాఠశాలలో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ అల్పాహార పథకంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిరోజు ఒక ప్రత్యేకమైన రకమైన అల్పాహారాన్ని అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించడం ద్వారా దేశంలోనే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పిల్లల సంక్షేమం కొరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు వారికి శిరస్సు వంచి నమస్కారం కృతజ్ఞతలు తెలిపారు. దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమం ,అభి వృద్ధి రెండింటిని దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దాంట్లో భాగంగానే ఈ అల్పాహార పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని దానివల్ల ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు లాభం జరుగుతుందని తెలిపారు దీనివల్ల మన జిల్లాలో 492 పాఠశాలల్లో 37,000 ప్రభుత్వ పాఠశాల పిల్లలు లబ్ధి పొందుతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, కలెక్టర్ శ్రీమతి సిక్త పట్నాయక్ , మున్సిపల్ కమిషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా , డిఆర్‌డిఓ ఆకవరం శ్రీనివాస్‌కుమార్, ఆర్డీవో ఆర్‌జెడి పాఠశాల విద్యాశాఖ సత్యనారాయణరెడ్డి సెక్టోరల్ అధికారులు, ఎంఈవో, హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంవీయాక్ట్ మోటార్ వాహన చట్టం 2019 సవరించాలి

- ఏఐఆర్‌టీడబ్ల్యుఎఫ్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

ఎంవీ యాక్ట్ మోటార్ వాహన చట్టం -2019 ని సవరించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐఆర్‌టీడబ్ల్యుఎఫ్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆల్ ఇండియా ప్రైవేటు రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు హనుమకొండ కలెక్టరేట్ ముందు ధర్నా చేయడం జరిగింది.తదనంతరం ఏవోకు వినతిప త్రం అందించారు. ధర్నా ఉద్దేశించి తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గాదె ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్య దర్శి బొల్లారం సంపత్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారు. వీరంతా స్వయం ఉపాధి మీద ఆధారపడి పని చేస్తున్నారు. ఉద్యోగాలు లేక వీరిలో చదువుకున్న యువకులే ఎక్కువ శాతం ఉన్నారు .వీరికి ఎలాంటి సంక్షేమ పథకాలు లేవు కావున వీరికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి. రోజు కష్టపడ్డ సొమ్ము విపరీతమైన పెనాల్టీలకు , చార్జీలకే సరిపోతుందని ,కుటుంబాలు పోషించు కోలేని పరిస్థితిలో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో కూడా ట్రాక్టర్ల వినియోగం పెరిగిందని, వీటి అన్నిటిని ఫలితంగానే జాతీయ ఉత్పత్తిలో కూడా రవాణా రంగం ప్రధాన పోషిస్తున్నది ,కానీ నేడు బిజెపి ప్రభుత్వం రవాణా రంగాన్ని పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం కోసం రోడ్డు భద్రతబిల్లు 2019 చట్టం చేసిందంటూ విమర్శించారు. టోల్ గేట్ చార్జీలు,పెట్రోల్ ,డీజిల్ ,గ్యాస్, ధరలు తగ్గించాలని ,గ్రీన్ టాక్సీ రద్దు చేయాలని, ఫిట్నెస్ ఇన్సూరెన్స్ చార్జీలు, పెనాల్టీలు తగ్గించాలని, ప్రమాద బీమా 10 లక్షలు పెంచాలని ,కార్మికులు కోరినచోట అడ్డా స్థలాలు ఏర్పాటు చేయాలన్నారు. బంగారు తెలంగాణ ధనిక రాష్ట్రం అని చెప్పుకునే పాలకులు ఇంతవరకు డ్రైవర్ల కు పథకాలు అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు ఈ సందర్భంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గద్దమీది దేవేందర్, జి , యాకయ్య, సుధాకర్, రవి, సారంగపాణి, పోచయ్య రాజేందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పురపాలక మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన పెరుకారి శ్రీధర్‌రావు



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

జి ల్లా మున్నూరు కాపు సంఘ భవనం (అలంకార్ జంక్షన్ నందు) రూ.5. 55 కోట్లతో మున్నూరు కాపు నూతన భవనము నిర్మాణం శంకుస్థాపన చేయుటకు నగరానికి వచ్చిన మంత్రి కేటీఆర్, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌లకు మున్నూరు కాపు సంఘం పక్షాన పెరుకారి శ్రీధర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, తెలంగాణ మునురుకాపు సంఘం రాష్ట్ర కొండ దేవయ్య కన్వీనర్ పుట్టెం పురుషోత్తంరావు,డాక్టర్ హరి రమాదేవి, జిల్లా అధ్యక్షు లు కటకం పెంటయ్య, గౌరవ అధ్యక్షులు గైనేని రాజన్, వరంగల్ పశ్చిమ కో-ఆర్డినేటర్ కనుకుంట్ల రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి పెరుకారి శ్రీధర్, కంభంపాటి కుమారస్వామి, పార్టీ శ్రీనివాస పూజారి సత్యనారాయణ, మాందాటి మనో జ్ కుమార్, మాడిశెట్టి వరుణ, బక్కి రాజ్‌కుమార్, భూపాలపల్లి అధ్యక్షులు పెండేల సంపత్, వరంగల్ అధ్యక్షులు దామరశెట్టి ఉత్తరయ్య, కామిశెట్టి కోటేశ్వ రమ్మ, తూర్పు కోఆర్డినేటర్ పోతు కుమారస్వామి, వేల్పుల మోహన్ రావు హనుమకొండ మున్నూరు కాపు సంఘం 23 డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఊరికి ఒక్కడు లేడుకానీ బీజేపోళ్లు నన్ను ఓడిస్తారట.. : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి





నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గంలో బిజెపి పార్టీలో ఊరుకొక్కడు లేడు గాని నన్ను ఓడిస్తామంటూ సవాల్ చేస్తున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిజెపి నేతలపై మండిపడ్డారు.శుక్రవారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. మండల రైతు కోఆర్డినేటర్ ఎన్కతాళ్ళ రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం ను బంగారు తెలంగాణ గా మారుస్తుంటే బిజెపి నేతలు గ్రామాలు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం నిధుల తోటే గ్రామాలు ఆదర్శంగా అభివద్ధి అవుతున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని..ప్రధాని మోడీ నల్లధనం తీసుకువచ్చి ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షల చొప్పున వేస్తామన్నారు. ఎందుకు వెయ్యలేదో బిజెపి నేతలను గ్రామాలకు వస్తే నిలదీసి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. అక్కంపేట గ్రామాన్ని ఎంతోఆదర్శంగా అభివృద్ధి చేశానని దళితుల అందరికీ దళితబంధు,బీసీలందరికీ బీసీ బందు అందిస్తున్నామని అందరికీ గహలక్ష్మి పథకంలో నూతన గహాలు నిర్మించుకున్న వారందరికీ గహాలు ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రితో మాట్లాడి మరో 400 దళిత బంధు పథకాలను తీసుకువచ్చి ఎన్నికల ముందే అందజేస్తామన్నారు.అక్కంపేట గ్రామాన్ని ప్రత్యేక దృష్టితో అనేక నిధులు ఇచ్చి ఆదర్శ గ్రామంగా అభివద్ధి చేశానన్నారు. కాంగ్రెస్ వాళ్లు 6గ్యారెంటీ పథకాలు ఇస్తా మంటూ గ్రామాలు తిరుగుతున్నారు. వాటిని ఎట్లా నమ్మాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు.

మండల రైతు కో-ఆర్డినేటర్‌ను చుట్టుముట్టిన మహిళలు ....

ఆత్మకూరు మండల రైతు కోఆర్డినేటర్ ఎన్కతాళ్ళ రవీందర్‌ను అక్కంపేట గ్రామస్తులు చుట్టుముట్టారు. అక్కంపేట జీపీ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాకిచ్చిన హామీలు, మా సమస్యలు వినకుండానే వెనువెంటనే వెళ్లిపోయారని మీరైనా మా సమస్యలు వినండి అంటూ చుట్టుముట్టారు. మహిళా కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేస్తామని పిలిచారు కానీ చేయలేదు. బీసీ బంధులో మొదటి నుండి పేరు వచ్చి చివరిలో మా పేరు తొలగించి బీఆర్ఎస్ నాయకుడికి ఇచ్చారంటూ బాధితుడు రాచమల్ల శ్రీకాంత్, అతని తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య ఉప కేంద్రానికి భూమి పూజ, గృహలక్ష్మి ఇళ్లు ఇస్తామని ఇవ్వలేదని కొందరు, చాలా సంవత్సరాల నుండి అన్ని అర్హతలు ఉన్నా పెన్షన్లు, రేషన్‌కార్డులు అసలే ఇవ్వడం లేదంటూ మరికొందరు రవీందర్‌ను చుట్టుముట్టి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేసి ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రవీందర్ మాట్లాడుతూ మీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని బాధితులకు భరోసానిచ్చారు. ఈ సమావేశంలో సర్పంచ్ ఎన్కతాళ్ల విజయ అంశాల్ రెడ్డి, లేతాకుల సంజీవరెడ్డి,ఏఎంసీ చైర్మన్ బొళ్లబోయిన రాధారవి యాదవ్, జెడ్పీటీసీ రాధిక రాజు, బోల్లోజు కుమారస్వామి, దుంపలపల్లి బుచ్చిరెడ్డి, కంతాల కేశవరెడ్డి, రాయరాకుల రవీందర్, అర్షం వరుణ్‌గాంధీ, కుమారస్వామి, నాగనబోయిన దేవరాజు, సర్పంచ్‌లు కమల రాజేశ్వరరావు, బలరాం, అన్నపూర్ణ, రాజు, లచ్చిరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శనివారం | అక్టోబర్ 07, 2023 | www.navatelangana.com

ఆర్ఓ ప్లాంట్ కోసం రెయిన్‌బో యూత్ సభ్యుల వినతి

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజు పల్లి గ్రామంలో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ బాల్ రెడ్డికి బాలవికాస స్వచ్ఛంద సంస్థ కార్యాలయం వరంగల్‌లో రెయిన్ బో యూత్ అధ్యక్షుడు అంకం రాజు, యూత్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం వినతి పత్రం శుక్రవారం అందజేశారు. వారు సానుకూలంగా స్పందించి వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకారం అందజేస్తామని తెలిపినట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, అనూప్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పల్లాకు టికెట్ కేటాయించడంతో బీఆర్ఎస్ సంబరాలు

నవతెలంగాణ-తరిగొప్పుల

జనగామ నియోజక వర్గ ఎమ్మెల్యే టిక్కెట్ పల్లా రాజేశ్వర్ రెడ్డికి కేటాయించడంతో మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో భారస అధికార ప్రతినిధి చిలువేరు లింగం ఆధ్వర్యంలో శుక్రవారం బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ప్రభుదాస్, వీరేందర్, బుచ్చిరాజ్ యాదవ్, తిరుపతి, రవి నాయక్, యెడలి శ్రీనివాస రెడ్డి, బుసా యాదయ్య, రాజేశ్వర్ గౌడ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, జయ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు రానున్న ఎన్నికల నిర్వహణకు అందరు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసినిలతో కలిసి రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు, నోడల్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల విధులకు సంబంధించి శాఖల వారీగా కమిటీలను, ప్రత్యేక నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వారీగా సెక్టోరల్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసి కావల్సిన సౌకర్యాలు సరిగా ఉన్నాయా..? లేవా..? పోలింగ్ కేంద్రంలో దివ్యాంగ, ఓటరుల కసం ర్యాంపు, తాగు నీరు, విద్యుత్, ఫర్నీచర్ తదితర మౌళిక సదుపాయాలు సరిగా ఉన్నాయా..? లేవా..? అని తనిఖీ చేసుకోవాలని సూచించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూం సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో అనుమతుల మంజూరు, చెక్ పోస్టుల ఏర్పాటు, గ్రామ పంచాయతీ కార్యదర్శులను అందుబాటులో ఉంచుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల కోడ్, షెడ్యూల్ వచ్చాక సిబ్బంది పకడ్బందీగా ఎన్నికల విధుల్లో చేరాలని,నామినేషన్ ప్రక్రియ నుండి అభ్యర్థుల వ్యయ ప్రణాళికను పరిశీలనకు కమిటీలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. మొబైల్ స్క్వాడ్, రవాణా, చెక్‌పోస్టులు, సీజింగ్, సర్వేలూన్స్, కెమెర్స్ సిస్టం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు తదితర అంశాలను రూట్ మ్యాప్ వేసుకొని సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కమిటీల వారీగా సిబ్బందికి శిక్షణను ఇవ్వాలని చెప్పారు.ఈకార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి రిటర్నింగ్ అధికారులు మురళీకృష్ణ, రామ్మూర్తి, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, మాస్టర్ శిక్షకులు, ఎన్నికల తహశీల్దార్ ఏతేశాం అలీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సోనియా నోట - గ్యారెంటీ పథకాల మాట

జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిర

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

స్థానిక అధికార పార్టీ నాయకులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ నోట కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాల గ్యారెంటీ మాట ఇచ్చిందని, అధికారంలోకి రాగానే హామీలన్నింటిని నెర వేరుస్తామని ఆ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిర అన్నారు. జనగామ మండలం ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామంలో శుక్రవారం పార్టీ నేతలతో కలిసి ఆమె గడప గడపకు కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. పార్టీ అధికారంలోకి రాగానే అమలయ్యే ఎస్సీ, ఎస్టీ పథకాలను, సోనియమ్మ ప్రకటించిన ఆరు పథకాలను ప్రజలకు వివరించారు. మహిళలకు మహాలక్ష్మి, రైతులకు రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్ళు, యువ వికాసం, చేయూత తదితర పథకాలతో ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఆ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొన్నె మహేం దర్ రెడ్డి, జనగామ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, నాయకులు బడికె కృష్ణ స్వామి, ఉప సర్పంచ్ సొడబోయిన లలిత, కాముని జయ శ్రీనివాస్, ఎంపిటిసి సలేంద్రి రాజేశ్వరి శ్రీనివాస్, ఎండి మాజిద్ తదితరులు పాల్గొన్నారు.



కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

డిపిఒకు కళ్ళెం సర్పంచ్ ఫిర్యాదు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గ్రామ ప్రజల నుండి పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేసి ప్రభుత్వ ఖజానాలో జమచేయకుండా స్వంతానికి వాడుకోవడమే కాకుండా,తన సంతకాన్ని కూడా ఫోర్జరీ చేశాడని లింగాలఘణపురం మండలం కళ్ళెం గ్రామ సర్పంచ్ తిప్పారపు ఈరమ్మ శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి రంగాచారికి ఫిర్యాదు చేశారు. భూరెడ్డి వంశీధర్ అనే కార్యదర్శి రెండు సంవత్సరాలుగా గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడని, ఈజీఎస్ నిధులు రూ.50 వేలు బ్యాంకు నుండి డ్రా చేసినట్లు బ్యాంక్ అధికారులు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో తేలిందని, అంతే కాకుండా సదరు చెక్కుపై తన సంతకాన్ని ఫోర్జరి చేసినట్ల తేటతెల్లమైందని ఆ ఫిర్యాదులో పేర్కొంది. అంతే కాకుండా నకిలీ రసీదు పుస్తకాలను ముద్రించి డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. విషయాలన్నింటిపై సమగ్ర విచారణ చేసి తగు చర్య తీసుకోవాలని ఆమె డిపిఒను కోరారు.





ఉద్యోగం సాధించిన అశోక్‌కు సన్మానం

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కానిస్టేబుల్ ఉద్యోగాలలో మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన జవ్వాజి నీలమ్మ-సోమయ్యల కుమారుడు జవ్వాజి అశోక్ ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించడంతో శుక్రవారం గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు అశోక్‌ను శాలువతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బిర్రు సోమేశ్వర్, మాజీ సర్పంచ్ కొమురోజు సోమయ్య, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి సత్తిరెడ్డి, గోనె అశోక్, రియాజ్, తుడుసు మల్లేష్, లొంక యాదయ్య, గాదరి అశోక్, కోతి వెంకన్న, కూస అనిల్, దామెర సోమయ్య, కూస మల్లయ్య జక్కుల సోమయ్య, జక్కుల రాజు, కూస వినయ్, తదితరులు పాల్గొన్నారు.

9న పశుసంవర్థక శాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి

- జీఎంపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గొర్రెల పంపిణీకి సరిపడు నిధులు కేటాయించి నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న రాష్ట్ర పశు సంవర్థక శాఖ డైరెక్టర్ కార్యాలయ ముట్టడికి గొల్ల కురుమలు వేలాదిగా తరలి రావాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోటె దేవేందర్, సాదం రమేశ్‌లు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జూన్ 9న రెండో విడుత గొర్రెల పంపిణీ పేరుతో హడావుడి చేసి అందరికి గొర్రెలను పంపిణీ చేస్తామని నిమ్మించి జిల్లా వ్యాప్తంగా 4499 మందికి ఇవ్వాల్సి ఉండగా 2700 మంది డిడీలుతీయగా 365 మందికి మాత్రమే పంపిణీ చేసినట్లు ఆరోపించారు. 2700 గొల్ల కురుమలు ఒక్కొక్కరు రూ. 43,750 చొప్పున మొత్తం రూ.11,18,25,000లు ప్రభుత్వ ఖజానాలో జమ చేసి ఎదురు చూస్తున్నారన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తే నిధులు విడుదల చేసే అవకాశం లేనందున మిగిలిన 2335 మంది పరిస్థితి ఏమిటని నిలదీశారు. పక్క రాష్ట్రాల్లో గొర్రెలను అమ్మిన రైతులకు ఒక్కొక్క యూనిట్‌కు 1,50,000 ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.80 వేలు ఇవ్వడంతో ముసలివి, పండ్లు లేనివి, నాణ్యత లేనివి, నాసిరకం గొర్రెలనే ఎక్కువ చోట్ల ఇచ్చారని ఆరోపించారు. ముందుగా డిడిలు కట్టిన వారికి కాకుండా ఎమ్మెల్యేలు సూచించిన వారికి పంపిణీ చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ ఇచ్చి కాపలాదారులు తమకు ఇష్టం వచ్చిన చోట కొనుగోలు చేసేలా నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే జిఎంపిఎస్ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం నుండి సరైన స్పందన లేనందున అక్టోబర్ 9న రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల, లింగాలఘణపురం మండలాల అధ్యక్షులు బుమాండ్ల కుమార స్వామి, కర్రె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మరోసారి గెలిపించండి : ఎంపీ కవిత

నవతెలంగాణ-మరిపెడ

ఎన్నికలు రాగానే అనేక మంది రాజకీయ పార్టీల వాళు వస్తుంటారు పోతుంటారు కానీ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం జీవిస్తున్న మా నాన్న డోర్నకల్ శాసన సభ్యులు డిఎస్ రెడ్యా నాయక్‌ను మరోసారి గెలిపించాలని మానుకోట ఎంపీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత పిలుపునిచ్చారు.గురువారం రాత్రి మండలంలోని బాల్యతండా గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ఎమ్మెల్యే రెడ్యా నాయక్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఐటిడిఏ ఏటూరునాగారం ప్రాజెక్టు ద్వారా సుమారు 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన భవనం కార్పొరేట్ స్థాయిలో ఉందన్నారు. మారుముల ప్రాంతంలో నూతన భవనాలు నూతన హంగుల నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా, ఎంపీపీ గుగులోత్ తరుణ రాంబాబు, జెడ్పిటిసి సభ్యురాలు తేజవత్ శారద రవీందర్ నాయక్, మున్సిపల్ చైర్పర్సన్ గూగులోత్ సింధూర, మాజీ ఎంపీపీ జి.వెంకన్న, గ్రామ సర్పంచ్ జర్పుల స్వాతి, రైతు సమన్వయ సమితి సభ్యులు కాలు నాయక్, ఎంపీడీవో కె.దన్ సింగ్, పంచాయతీ కార్యదర్శి, దసిరథ, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి లింగంపల్లి దయానంద్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా కవిత

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ (బంగ్లా) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ ఎకనామిక్స్ బోధిస్తున్న డాక్టర్ ఏ.కవిత పదోన్నతి పై రెగ్యులర్ ప్రిన్సిపల్‌గా నియమితులై శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో కవిత రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ అధ్యాపకులుగా అవార్డ్‌లు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. రెగ్యులర్ ప్రిన్సిపల్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన కవితకి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే

సర్పంచ్ ధర్మారాపు శ్రీనివాసరావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది టిఆర్ఎస్ పార్టీయేనని గోపాలగిరి గ్రామ సర్పంచ్ ధర్మారపు శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గోపాలగిరిగ్రామంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గ్రామంలో బతుకమ్మ చీరలను, యువతకు డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఉపాధి హామీ కూలీలకు టిఫిన్ బాక్సులను బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ మళ్లీ అధికారంలోకి కెసిఆర్ ప్రభుత్వంరావడం ఖాయమన్నారు. యువతకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన సొంత ఖర్చులతో లైసెన్సులు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ధర్మారాపు మహేష్, కందుకూరి రాంబాబు, రవి, గౌషాబి, వెన్నెల, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.



యువత ఓటు హక్కు పెరిగేందుకు స్వీప్ దోహదం : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

యువ ఓటరు నమోదుకు చేపట్టిన స్వీప్ కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయని, యువతలో చైతన్యం పెరిగి అత్యధికంగా ఓటు నమోదు చేయించుకున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.శుక్రవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఓటర్ల చైతన్యానికి చేపట్టిన స్వీప్ కార్యక్రమాలను డాక్యుమెంటరీగా రూపొందించిన వీడియోను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరంలు నిండిన యువతను లక్ష్యంగా చేసుకొని కళాశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, వసతి గృహాలలో సమావేశాలు ఏర్పాటు చేయడం, ఓటు హక్కు విశిష్టత తెలియజేయడంతో యువతీ యువకులు ఓటు నమోదుకు ఆసక్తి చూపడంతో 4,889గా నమోదైన ఓటరు జాబితా నివేదికలో 15,803కు పెరిగిందన్నారు. అదే విధంగా జెండర్ రేషియో కూడ 1000 పురుషులకు 500 మహిళలు ఉండగా 600 పైగా పెరిగిందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, స్వీప్ నోడల్ అధికారి, డిఆర్‌డిఓ సన్యాసయ్య, ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, తహసీల్దార్‌లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన జెడ్పీటీసీ గుడి

నవతెలంగాణ-లింగాలఘనపురం

రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు వరంగల్ పట్టణ అభివృద్ధి పనుల శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల పర్యటనలో భాగంగా శుక్రవారం రాష్ట్ర నాయకులు కేశవరావు ఇంటి వద్ద రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీదర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.



రానున్నది కాంగ్రెస్ రాజ్యమే : కొమ్మూరి

నవతెలంగాణ-తరిగొప్పుల

రాష్ట్రంలో కుటుంబ రాచరిక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజా సంక్షేమ పాలన కోసం రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ రాజ్యమే అని మాజీ ఎమ్మెల్యే, జనగామ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలను వివరించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పర్యటన చేశారు. మండల కేంద్రలో కాంగ్రెస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం బొంత గట్టు నాగారం, బొత్తల పర్రే, జాలుబాయ్ తండా, కొత్త తండా, వెంకట్ తండా, అంకుశాపురం, సోలిపురం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రాగానే అరు పథకాలను గ్యారంటీగా అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వగలబోయిన యాదగిరి, కనకచారి, ఐలయ్య, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



పదోన్నతుల తరువాతే బదిలీలు చేపట్టాలి

- డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు షరీఫ్

నవతెలంగాణ-పాలకుర్తి

ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించకుండా బదిలీలు చేపట్టడం సమంజసం కాదని, పదోన్నతుల తరువాతనే బదిలీలు చేపట్టాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి షరీఫ్ డిమాండ్ చేశారు. ఈ నెల 15, 16, 17 తేదీలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిలలో డిటిఎఫ్ ఐదవ రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో విద్య వైజ్ఞానిక తరగతుల గోడ పత్రికను డిటిఎఫ్ మండల అధ్యక్షుడు చిదురాల శ్రీనివాస్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ ధనిక రాష్ట్రంలో అత్యంత తక్కువ ఐఆర్ ప్రకటించి ఉద్యోగ, ఉపాధ్యాయులందరినీ ప్రభుత్వం అవమాన పరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఆర్ పై ప్రభుత్వం సమీక్షించి 15% తగ్గకుండా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు డి.సూర్య ప్రకాష్ మండల కమిటీ బాధ్యులు ఏ.శ్రీకాంత్, కమలాకర్ రెడ్డి, ఆర్.సురేందర్, అనంత, పద్మ కృష్ణవేణి, సునీత, దేవి తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి అల్పాహార పథకం దేశానికే ఆదర్శం

- విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి
- గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించేందుకే పథకం
- జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులకు అందించే సీఎం అల్పాహార పథకం దేశానికే ఆదర్శం అని జిల్లా పంచాయతీ అధికారి, పాలకుర్తి నియోజకవర్గ నోడల్ అధికారి రంగాచారి అన్నారు. సీఎం అల్పాహార పథకాన్ని శుక్రవారం మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, సర్పంచ్ గంట పద్మ భాస్కర్‌లతో కలిసి ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోతుగంటి నరసయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ నాగిరెడ్డి తో కలిసి రంగాచారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి ఆల్పాహార పథకాన్ని అమలు చేసేందుకు నిర్వాహకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అల్పాహార పథకాన్ని విద్యార్థిని విద్యార్థులకు ఉదయం పూట అందిస్తారని తెలిపారు. పోషకాలతో కూడిన అల్పాహారాన్ని అందించాలని సంకల్పంతో సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొబిలైజేషన్ ఆఫీసర్ బి. నరసింహారావు, తహసిల్దార్ తీరందాస్ వెంకటేషం, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, ఎంపీటీసీ నల్లపు మౌనిక అశోక్, ఎస్ఎంసి చైర్మన్ శీలా లింగయ్య, ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కూన కుమార్, ఉప సర్పంచ్ కోలా విజయ రాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తండ మల్లయ్యతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.





పశు సంపద పట్ల రైతులు దృష్టి పెట్టాలి

- వ్యాధుల నివారణ పట్ల అప్రమత్తంగా ఉండాలి
- పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా కార్య నిర్వహణ అధికారి

నవతెలంగాణ-పాలకుర్తి

పాడి పశువులకు సంభవించే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉంటూ పాడి పశు సంపద పట్ల దృష్టి పెట్టాలని పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా కార్యనిర్వహణ అధికారి వీరమనేని రఘుబాబు రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని విసునూరులో పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత గర్భకోశ వ్యాధుల నివారణ చికిత్స శిబిరాన్ని సర్పంచ్ నకిర్త యాకయ్య, ఎంపీటీసీల ఫోరంమండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య, సొసైటీ మాజీ చైర్మన్ అడ్డూరి మాధవరావు, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మండల పశు వైద్యాధికారి ఎం.శశాంక్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాడి పరిశ్రమ పట్ల ప్రత్యేక దృష్టి పెడుతుందని తెలిపారు. పాడి, పశుపోషణతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. మండల పశు వైద్యాధికారి శశాంక్ రెడ్డి, మడికొండ పశువైద్యాధికారి గంట కరుణాకర్ రెడ్డిలు 69 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వై.రాజేశ్వర్ రావు, గోపాలమిత్రలు రాగిరి సమ్మయ్య, సి.ఎచ్.సమ్మయ్య, ఏ.వెంకటయ్య, బి.మధుమోహన్, పశుమిత్రలు అనిత,సంధ్యా,సంధ్యారాణి, రజిత, రాజేశ్వరి, పశు వైద్య సిబ్బంది శివప్రసాద్,స్వామి, శ్రీకాంత్ గ్రామస్తులు, పాడి రైతులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన చిట్ల

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని శుక్రవారం కుందారం గ్రామంలోని పాలమాకుల సోమయ్య కుమారుడు నాగరాజు ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఐదు వేల రూపాయలు అందజేశారు. వారి కుటుంబంను అన్ని విధాలా ఆదుకుంటామని, మనోధైర్యం కల్పించి వారికి భరోసా ఇచ్చారు. వారితో పాటు కుందారం గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం జేఏసీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా అహ్మద్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా అహ్మద్ ఖాన్‌ను నియమిస్తూ రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ సలీం పాషా ఉత్తర్వులు జారీ చేశారు. దాదాపు 20ఏళ్ళకు పైగా అనేక ముస్లిం మతపరమైన, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న అహ్మద్ ఖాన్ నియామకం పట్ల ముస్లింలు హర్షం వ్యక్తం చేశారు. అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణలో జేఏసీ బలోపేతానికి మండల,పట్టణ, గ్రామ స్థాయిలో కమిటీల ద్వారా పటిష్టమైన నిర్మాణం చేయడానికి నావంతు కృషి చేస్తానని, తనకు పదవి కేటాయించిన సయ్యద్ సలీంకు కృతజ్ఞతలు తెలిపారు.

9న ఎన్‌పిఆర్‌డి చలో హైదరాబాద్

నవతెలంగాణ-మహబూబాబాద్

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని ఎన్పిఆర్డి ఆధ్వర్యంలో ఈ నెల తొమ్మిదిన హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర జరుగు సభను జయప్రదం చేయాలని ఎల్పిఆర్డి జిల్లా అధ్యక్షులు వర్రె బాలకృష్ణ వికలాంగులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జగన్నాథం భవన్ లో ఎన్‌పిఆర్‌డి పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం మాదాసు నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అధ్యక్షులు వర్రె బాలకృష్ణ హాజరై మాట్లాడుతూ వికలాంగుల హక్కుల సాధనకై ఈనెల 9న హైదరాబాదులో నిర్వహించే సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బోసాని సరిత కావడి వెంకటేష్ ఫైండ్ల నాగరాజు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

ఢిల్లీలో పత్రిక స్వేచ్ఛపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్

నవతెలంగాణ-నర్సింహులపేట

ఢిల్లీలో పత్రిక స్వేచ్ఛపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాత్రికేయులు ప్రజలకు నిజాన్ని నిర్భయంగా తెలియజేస్తే, దాన్ని తొక్కిపట్టడం కోసం ప్రభుత్వ పాలనకు అనుకూలంగా లేదని పాత్రికేయుల మీద దాడి చేస్తూ, తమ లాప్టాప్‌లను ధ్వంసం చేసి ఫోన్లను స్వాధీనం చేసుకొని, ఉపా కేసులు పెడుతు న్నటువంటి కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోడీ మతతత్వ నియంత్రిత్వానికి నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. ఈ దాడిని ప్రజాస్వామ్యవాదులు పాత్రికేయ శ్రేయోభిలాషులు, అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని ఆయన కోరారు. ఆర్ఎస్ఎస్ మూలాలను ముందుకు తీసుకపోవడం కోసం తనకు అనుకూలంగా లేని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాను అన్నింటిని ధ్వంసం చేస్తూ, తన కనసన్నల్లో పెట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికలలో బుద్ధి చెప్పాలని ఆయన తెలిపారు.ఇలాంటి సంఘటనలే పునరావృతం అయితే ప్రజలే బుద్ధి చెప్తారని పేర్కొన్నారు.

లబ్ధి దారులను గ్రామ సభ ద్వారా ఎంపిక చేయాలి

నవతెలంగాణ-బయ్యారం



గృహలక్ష్మి లబ్ధి దారులను గ్రామ సభలు నిర్వహించి ఎంపిక చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండా రాజన్న మండల కార్యదర్శి నంబూరి మధు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక వేజెళ్ళ సైదుల్ రావు భవనంలో కె.విజయ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించడంలో విఫలమైందన్నారు. పీసా చట్టం ప్రకారం గ్రామ సభల ఆమోదం ద్వారా గృహలక్ష్మి లబ్ధిదారులను ఎంపిక చేయాలని వారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం రాజీ లేని పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. ఈ సమావేశంలో జుజ్జూరు శ్రీను, యాకూబ్, మోహన్, చంటి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ సోదాలు



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని రాములు తండా గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరునాయక్ ఇంట్లో శుక్రవారం ఏసీబీ సోదాలు నిర్వహించారు హన్మకొండలోని న్యూ శాయంపేటలో ఏసీబీ అధికారుల సోదాలు ఏకకాలంలో నిర్వహించడం ఒక్కసారిగా కలకలం రేపింది. ప్రస్తుతం వీరునాయక్ కరీంనగర్ జిల్లాలో డీడీ ఎఫ్టీసీగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ దాడులకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ దాడులలో ఏసీబీ సీఐ శ్యాంసుందర్, సిబ్బంది ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

- కలెక్టర్ కె.శశాంక్
- ఎమ్మెల్యే రెడ్యానాయక్







నవతెలంగాణ-మరిపెడ

ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ కె.శశాంక్ ఆదేశించారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సిఎం అల్పహర పథకం, ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక, డోర్నకల్ ఎమ్మెల్యే డియస్ రెడ్యా నాయక్, హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి సీఎం అల్పాహారం పథకాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల ఆకలి తీర్చడానికి ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించలన్నారు. విధులకుడుమ్మా కొడుతున్న వారిపై ఫిర్యాదులు వస్తున్నాయని వారి పైన తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. పిల్లల హాజరు శాతం తగ్గితే ఉపాధ్యాయులదే బాధ్యత అని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం మార్నింగ్ అల్పాహారం, మధ్యాహ్నం మంచి భోజనం అందిస్తుందన్నారు. అంతకుముందు కలెక్టర్ పాఠశాలల్లోని వంట పరిసరాల ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. వారి వెంట మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, మున్సిపల్ చైర్మన్ సింధూర రవి నాయక్, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఎంపిపి అరుణ రాంబాబు, జెడ్పిటిసి శారద రవీందర్, తహసిల్దార్ సైదులు, మున్సిపల్ కమిషనర్ ఏ.రాజు, సీడిపిఓ శిరీష, జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, ఎంఈఓ బుక్య ఫుల్ చంద్, కౌన్సిలర్లు, పాఠశాల అధ్యాపక బృందం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

తొర్రూర్ రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అల్పాహార పథకానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని మాటేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అల్పాహార పథకాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీలు ప్రారంభించారు. పాఠశాల హెచ్ఎం కొండేటి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ,జెడ్పీటీసీలు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో చిన్నారుల ఆకలి తీరుస్తుండగా, ఇక నుంచి ఉదయం వేళలో అల్పాహారం అందించేందుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. వారంలో రోజుకోక అల్పాహారం విద్యార్థులకు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టె శ్యామ్ సుందర్‌రెడ్డి, సర్పంచ్ వల్లపు శోభ యాకయ్య, సిడిపిఓ హైమావతి సూపర్వైజర్ జలగం సునీత, ఉప సర్పంచ్ పినాకపాణి, పిఏసిఎస్ డైరెక్టర్ జనార్దన్ రాజు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు లేగల వెంకట్ రెడ్డి, గ్రామ కార్యదర్శి నాగేష్,వార్డు సభ్యులు మహంకాళి అశోక్, ఉప్పలయ్య,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహారం పథకంను మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్, మహబూబాబాద్ ఎంపీ, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ విద్యా విధానంలో సములా మార్పులు తెచ్చారని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న ప్రతి పని అందరికీ ఉపయోగపడేలా ఉంటుందని ప్రతి విద్యార్థి మంచిగా చదివి భవిష్యత్‌లో గొప్ప స్థానానికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల పూసపల్లి గ్రామ సర్పంచ్ రావుల విజిత రవిచంద్రర్ రెడ్డి, జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, కేసముద్రం మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, అదనపు కలెక్టర్, ఎంపీడీవో, గ్రామ ఉపసర్పంచ్, మండల, అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం ఎదురుచూపులు

- పీఏసీఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులతో రుణమాఫీ ప్రక్రియ వేగవంతం చేయాలని పిఏసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాల ను ప్రభుత్వం మాఫీ చేస్తుంది. 2018 డిసెంబర్ 10 లోపు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించిన నేటికి క్షేత్రస్థాయిలో 40 శాతం మంది రైతులు రుణాలు కూడా మాఫీ కాలేదు. ఇనుగుర్తిలో పట్టాలతో రుణం తీసుకున్న మొత్తం 2,228 రైతులు ఉన్న వారిలో 11,18 రైతులకు మాఫీ అయినట్లుగా ఒక వెయ్యి 1,180రైతులకు ఇంకా కాలేదు. అందులో బిటిపిఫేల్ 37 రైతులు ఉండగా దీని తో రుణమాఫీ అవుతుందా..? కాదా..? అనే సందిగ్ధంలో రైతులు ఉండగా వ్యవ సాయ అధికారులు మాత్రం అందరికీ అవుతుందని చెబుతున్నారు. కావున బ్యాం కు యొక్క నోటీస్ బోర్డ్ మీద గ్రామంలోని ప్రజలకు ఎంతమందికి రుణమాఫీ అయింది..? ఎంతమంది కాలేదు..? అనే వివరణ అందరికీ తెలుస్తుందని చెప్పగా కొందరి సెల్ఫోన్లో డబ్బులు పడినట్లు మెసేజ్ వచ్చి తీరా బ్యాంక్ వెళ్తే ఇంకా డబ్బులు జమ కాలేదని బ్యాంకు సిబ్బంది తెలుపుతున్నారు. అయినా జూన్,జూలైలో ఇవ్వవలసిన కొత్త రుణాలను ఇప్పటికి కూడా ఇవ్వడం లేదు. అయినా ఒకేసారి లక్ష రూపాయలు రుణం మాఫీ కాకుండా ఇబ్బంది పెడుతున్న రైతులు ప్రభుత్వానికి గుణపాఠం చెప్పుతారు అని అన్నారు.

బీఆర్ఎస్‌లో 'దళిత బంధు' చిచ్చు

- ఎమ్మెల్యేని కలిసి మొరపెట్టుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ-నర్సింహులపేట



మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో బీఆర్ఎస్‌లో 'దళిత బంధు' చిచ్చు రేపుతుంది. శుక్రవారం దళిత బంధు పథకంలో లబ్ధిదారుల ఎంపికలో బొజ్జన్నపేట గ్రామానికి చెందిన దళితులు ఎమ్మెల్యే రెడ్యా నాయక్ దగ్గరికి వెళ్లి తమ సమస్యలపై వివరించారు. గ్రామ సర్పంచ్ రజిత, ఎంపిటిసి అనిల్ వర్గాల మధ్య వార్ నడుస్తుంది. గత కొంతకాలంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ఎమ్మెల్యే రెడ్యా నాయక్ చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. దళితబంధు పథకంతో తమలో తమకే గొడవలు పెడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇటీవల సర్పంచ్, ఎంపిటిసి వర్గాల మధ్య దళిత బంధులో నా వారికే ఇవ్వాలని రాజకీయంగా పావులు కలుపుతున్నారు. గతంలో బీఆర్ఎస్ లీడర్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒకటి నుంచి మూడుసార్లు లబ్ది పొంది వ్యక్తులకే దళిత బంధు ఇస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామంలో 16 మంది దళితులకు దళిత బంధును మంజూరు చేశారని, కేవలం లీడర్ల పేర్లు పెట్టుకున్నారని, ఈ విషయంపై ఎమ్మెల్యే రెడ్యా నాయక్ దృష్టికి తీసుకెళ్లగా, ఓటర్ లిస్ట్ ప్రకారంగా ఎస్సి కుటుంబాల ఆధారంగా దళిత బంధును పంచుకోమని ఆయన చెప్పినట్లు తెలిపారు. ఎస్సీలో మాల, మాదిగ సుమారు 650 కుటుంబాలు, 16 యూనిట్లను పంచుకోమని స్వయాన ఎమ్మెల్యే చెప్పారని గ్రామస్తులు తెలిపారు. గ్రామ సర్పంచ్ ఊరికి న్యాయం చేద్దామని అందరికీ సమానంగా పంచుతామని అనుకున్నామని, కేవలం ఎంపిటిసి వర్గానికి చెందిన వ్యక్తులకే ఈ పథకాన్ని వర్తింపజేసేటట్లుగా చేస్తున్నారని ఆరోపించారు. 16యూనిట్లలో గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ట్రాక్టర్లు, ఇతర పరికరాలు తీసుకున్న వారికే ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఇంటి ముందు గ్రామస్తులు చేరుకొని తమ నిరసనను వ్యక్తం చేశారు. రాజకీయ పలుకుబడి ఉన్నవారికి ప్రాధాన్యత కల్పిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రెడ్యా నాయక్ చొరవ తీసుకొని దళితులందరికీ ఈ స్కీంను వర్తింపజేయాలని కోరుతున్నారు.



కేసీఆర్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు భరోసా

- ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి

నవతెలంగాణ-నెల్లికుదురు

కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ప్రతి పేదవాడికి భరోసా కలిగిందని తెలంగాణరాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామాలక్ష్మి అన్నారు. మండలంలోని హేమ్ల తండా, శ్రీరామగిరి, మునిగల వీడు, మదనతుర్తి, రావిరాల, నెల్లికుదురు, బ్రాహ్మణ కొత్తపల్లి, నైనాల, రామన్నగూడెం గ్రామాలలో బతుకమ్మ చీరలను, గృహలక్ష్మి లబ్ధిదారుల నియామక పత్రాలను, యువతకు క్రికెట్ కిట్స్‌ను ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ ప్రతి గ్రామంలో నిరుపేదలను గుర్తించి ఎంతో మందికి ఎన్నో రకాల సేవలు అందించాలని అందుకే ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు వీరన్న, నవీన్ రావు, జ్యోతి, అనిల్, యాదగిరి రెడ్డి, యాకన్న, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్లు వెంకటేశ్వర రెడ్డి, మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఏఎంసి తొర్రూర్ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు భీముడు, ఎంపిటిసిల మండల అధ్యక్షుడు అనిల్ గౌడ్, టిఆర్ఎస్ యూత్ మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షుడు యకాంతం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు, వార్డు సభ్యుడు బొల్లు మురళి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మిర్చికి వైరస్

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత...
- రైతులకు అపార నష్టం... బీమా సౌకర్యం పొందలేక పోతున్న రైతులు
- ఎకరానికి లక్ష రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని రైతులు

నవతెలంగాణ-నరసింహులపేట



ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నలపైన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సవితితల్లి ప్రేమను ప్రదర్శిస్తూ ఒకరి పైన ఒకరు నెపాన్ని మోపుకుంటూ రైతులకు అన్యాయం చేస్తున్నారని ప్రభుత్వాలను రైతులు ఘాటుగా విమర్శించారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు సాగు చేసిన మిర్చి పంటలకు బొబ్బర వైరస్ వలన అపార నష్టం వాటిల్లిందని అన్నదాతలు వాపోతున్నారు. సుమారుఎకరానికి లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపోయినట్లు రైతులు తెలిపారు. వేలాది రూపాయలుపెట్టుబడి పెట్టి బొబ్బర వైరస్ తెగులు నివారణకుక్రిమి సంహారక మందులు ఉపయోగించినప్పటికీ వైరస్ ను అదుపు చేయలేక పోవడంతో మిర్చి తోటలను పీకి వేసినట్లు రైతులు, శ్రీను నాయక్, సీత, రమేష్ నాయక్, సిరి తెలిపారు.మండలపరిధిలోని వివిధ గ్రామాలలో తండాలు సుమారు 4.500ఎకరాల్లో మిర్చి పంటలను రైతులు సాగు చేశారు.ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా మండల కేంద్రంలో పాటు వివిధ తండాలు, గోల్‌తండా, బొడ్డు తండ, పాండ్యా తండా, మంగళ్‌తండా, ఎర్రచక్ర తండాతో పాటు అన్ని తండాలు గ్రామాలు తదితర గ్రామాలలో కనబడుతుంది. వేప నూనెనువాడితే వైరస్ కంట్రోల్ చేయవచ్చు అని పసుపు, నీలం రంగులు గల అట్టాలను ఏర్పాటు చేసుకోవాలని మిర్చి తోటలు చుట్టూ జొన్న పంట, బంతిపూలు వేసుకుంటే మంచిదని తెలిపారు. ఫసల్ బీమా యోజన పథకాన్ని ప్రభుత్వం చెల్లించే వాటా తగ్గించిందనే నెపంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదు. ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బీమా పథకాన్ని ప్రవేశ పెట్టలేదు. రైతాంగానికి బీమా సౌకర్యం అందుబాటులో లేక పోవడంతో ప్రకృతి వైపరీత్యాల వలన నష్ట పోయిన రైతాంగానికి నష్ట పరిహారం పొందలేక పోతున్నామని రైతులు వాపోతున్నారు. బీమా యోజన పథకాన్ని అమలు పరిచే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరి పైన ఒకరు నెపాన్ని మోపుకుంటూ అన్న దాతల పై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ప్రభుత్వాల పై రైతులు మండిపడుతున్నారు. ఎకరానికి లక్ష రూపాయలఫలితంగామందులు వాడిన వైరస్ అదుపులోకి రాక పోవటంవలన తోటలను పీకి వేసి ప్రత్యామ్నాయ పంటలకోసం ఎదురు చూస్తున్నారు. వైరస్ ప్రభావంపై నష్టపరిహారం చెల్లించాలని మండల రైతులు కోరుతున్నారు.

సలహాలు, సూచనలు పాటించాలి

హెచ్ ఓ వ్యవసాయ అధికారి



రాకేష్ మాట్లాడుతూమండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో 80% బొబ్బర వ్యాధి ఉందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యం న్యూట్రిన్ బొబ్బర లోపం, రసం పీల్చే పురుగుల ఉధృతి వలన వైరస్ కనపడుతుందని వైరస్ సోకిన మొక్కలను పీకి వేసుకుంటే మంచిదని తెలిపారు. మిర్చి మొక్క చిన్నదిగాఉన్న దగ్గర నుండి మోతాదుకు మించి క్రిమిసంహారక మందులు వాడటం విత్తన తెగులు వైరస్ నివారణకు పసుపు రంగుఅట్టలు ఎకరానికి 10 చొప్పున ఏర్పాటు చేసుకోవాలని వ్యవసాయ అధికారుల సలహాల మేరకు నివారణచర్యలు చేపట్టాలని అన్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి : శ్రీను, రైతు



సుమారు రెండు ఎకరాల మిర్చి పంట బొబ్బర వ్యాధి వచ్చి నష్టపోయినట్లు రైతు తెలిపారు. సుమారు లక్ష 50 వేల రూపాయలు నష్టమైనట్లు రైతు తెలిపారు. ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని అధికారులను ప్రజాప్రతినిధులను ఆయన కోరారు.

నూతన కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



మండలంలోని సోమారపు కుంట తండా కాంగ్రెస్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా బానోతు సాగర్, ప్రధాన కార్యదర్శిగా బానోతు కృష్ణ, కార్యదర్శిగా బానోతు వెంకన్న, ఉపాధ్యక్షులుగా బానోతు అనిల్, బానోతు దేవేందర్, కోశాధికారిగా ధరావత్ గణేష్‌లు ఎన్నికయ్యారు. యూత్ కమిటీ అధ్యక్షులుగా బానోతు అనిల్, ప్రధాన కార్యదర్శిగా బానోతు కృష్ణ, కార్యదర్శిగా బానోతు తిరుపతి, ఉపాధ్యక్షులుగా బానోతు సునీల్, కోశాధికారిగా ధరావత్ యాకూబ్‌లు ఎన్నికయ్యారు. మహిళా విభాగం అధ్యక్షురాలిగా బానోతు శారద, ప్రధాన కార్యదర్శిగా బానోతు కాంతమ్మ, కార్యదర్శిగా బానోత్ కోమాలి, ఉపాధ్యక్షురాలుగా బానోతు కాంతమ్మ, కోశాధికారిగా బానోతు దసిలిలు ఎన్నికయ్యారు.కిసాన్ సెల్ అధ్యక్షునిగా జాటోత్ రమేష్, ఉపాధ్యక్షులుగా భానోతు వీరన్నలు ఎంపికయ్యారు. ఈ ఎన్నిక కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోతు రవి నాయక్ ఆధ్వర్యంలో చేపట్టారు. రవి మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నియంత పాలన సాగిస్తు మాయ మాటలతో కాలం వెళ్లదీస్తున్నారని తెలిపారు. రేవంత్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ రాజ్యం తెచ్చేందుకు పాదయాత్ర చేపట్టారని, ప్రజలు పెద్ద ఎత్తున ఆహ్వానిస్తున్నారని, వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు.

రామచంద్రు తండాలో ఏసీబీ దాడుల కలకలం

నవతెలంగాణ-పెద్దవంగర

పెద్దవంగర మండల పరిధిలోని రామచంద్రు తండాలో శుక్రవారం ఏసీబీ దాడులు ఒక్కసారిగా కలకలం రేపింది. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం రాములు తండాకు చెందిన నూనావత్ వీరు నాయక్ ప్రస్తుతం కరీంనగర్ జిల్లా వ్యవసాయ శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఆయన పై అవినీతి ఆరోపణలు అందడంతో ఏసీబీ అధికారులు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వీరు నాయక్ బంధువులు ఇళ్లల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆయన భార్య జాటోత్ రాధ స్వస్థలం మండల పరిధిలోని రామచంద్రు తండా కావడంతో ఆమె తల్లిదండ్రులు జాటోత్ ధూమ నాయక్-చోక్లి ఇంట్లో సోదాలు ఏసీబీ అధికారులు సోదాలు జరిపారు. ఈ దాడులకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన భరత్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-గూడూరు



హనుమకొండ, వరంగల్ జిల్లాల పర్యటనకు విచ్చేసిన ఐటి పురపాలక శాఖ మంత్రివర్యులు కేటి రామారావుని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి కలిసి బోకే అందజేసి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఉన్నారు.

దళిత బంధు పేద దళితులకు ఇవ్వాలి

- ప్రధాన రహదారి పై దళితుల ధర్నా

నవతెలంగాణ-బయ్యారం



తెలంగాణ ప్రభుత్వం దళిత కుటుంబాలకు అందజేస్తున్న దళిత బంధు పేద దళిత కుటుంబాలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండలంలోని కొత్తపేట పంచాయితీ పరిధిలో ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారి పై దళితుల కుటుంబాలు, నాయకులు, మహిళలు దర్నా నిర్వహించారు. దళితులు రోడ్డు పై బైఠాయించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ ఉపేందర్ తన సిబ్బందితో రావడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. నిరసనకారులతో మాట్లాడి ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్లియర్ చేశారు.ఈధర్నాకు న్యూడెమోక్రసీ నాయకులు గౌని ఐలయ్య, బండారు ఐలయ్య, నాగేశ్వరరావు, రాంబాబు, సైదులు సంఘీభావం ప్రకటించి వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెర వేర్చలేదని, మూడు ఎకరాల భూమి ఇవ్వలేదని, దళిత బంధు పథకం పేరు చెప్పి దళితలలో ఉన్న వారికి, బిఆర్ఎస్ పార్టీల నాయకులకు ఇచ్చుకుంటున్నారని, రాష్ట్రంలో 17 లక్షల మంది దళితులు ఉన్నారన్నారు. దళిత బంధు పథకం నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గందంపల్లి, కొత్తపేట, సింగారం కాలనీలో సుమారుగా 150 దళిత కుటుంబాలు నివాసం ఉంటున్నారని తెలిపారు. దళితబంధులో రాజకీయ జోక్యం ఎక్కువుగా ఉన్నదని ఆరోపిసస్తూ తెలంగాణ ప్రభుత్వం పై స్థానిక ఎమ్మెల్యే పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబురావు, బాలరాజు, సురేష్ ఉపేందర్, రాము, యాకుబ్, శ్రీను, బుజ్జమ్మ, భారతమ్మ, అరుణ, జయమ్మ , వినోధ, పద్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

- ముదిరాజ్ మహాసభ, మేపా జిల్లా అధ్యక్షులు చిల్ల సహదేవ్, నిరంజన్

నవతెలంగాణ-దంతాలపల్లి



రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్ల సహదేవ్, మెప ఉపాధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని కుమ్మరికుంట్ల, రేపొని, గ్రామాల్లోని మత్స్యశాఖ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మత్స్యకారుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ వారి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఉపాధ్యక్షులు బత్తిని మల్లయ్య, ప్రధాన కార్యదర్శి చిల్ల రామ్ నారాయణ, మత్స్యశాఖ అధికారి విష్ణు, పంచాయతీ కార్యదర్శి సూజన, పోలు దాసు యాకన్న, యాకన్న, మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లల్లో గోల్...మాల్... పట్టించుకోని ఉన్నతాధికారులు

మేప జిల్లా ఉపాధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్

చేపల పెంపకం మత్స్యకారుల రైతులకు నికర ఆదాయం ఇస్తుందని చేపల సాగు పిల్లల పంపిణీలో పిల్లల ఎంపిక వాటి రవాణాల్లో జాగ్రత్తలు లేకుండా ఇష్టం సారంగా మిట్ట మధ్యాహ్నం ఒంటి గంటకి పంపిణీ కార్యక్రమం చేపట్టి ముదిరాజులను అధికారులు ముంచుతున్నారని, ప్రతికూల పరిస్థితులను తట్టుకునేలా, మంచి రుచి ఉండేలా అనువైన చేపలను ఎంపిక చేసుకోవాలి కానీ అధికారుల మామూలు మత్తులో ఉండి నాణ్యత లేని పిల్లలను, లెక్కకు రాకుండా ఇష్టానుసారంగా చేపలను పంపిణీ చేసి లెక్క చూపిస్తూ తూకం వేస్తూ పంపిణీ చేయాల్సి ఉండగా ఇవన్నీ మరిచి ఇష్టానుసారంగా చేపలు పంపిణీ చేసిన వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కుమ్మరికుంట గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోల్దాస్ యాకయ్య ధర్మయ్య, రామకృష్ణ, వెంకన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్ నాదే... గెలుపు ఖాయం...

- ఏఐసీసీ సభ్యురాలు, మహబూబాబాద్ జిల్లా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఉమా మురళి నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు



మహబూబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ డాక్టర్ మురళి నాయక్ దే గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యురాలు మహబూబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ ఉమామురళి నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో మహబూబాబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళి నాయక్ పుట్టినరోజు వేడుక ను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయన సత్యపాల్ రెడ్డి మాట్లాడారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయటం ఖాయమని, ప్రజలంతా ఐక్యమత్యంగా ఉండి గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గోగుల అశోక్ యాదవ్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ తుల్ల విజేందర్, యూత్ జిల్లా కార్యదర్శి మద్ది రాజేష్, నాయకులు ఇట్టే దేవేందర్ రెడ్డి, పెరుమాండ్ల మల్లేశం గౌడ్, ఎండి గౌస్ పాషా, చెన్నె బోయిన శ్రీనివాస్, గొట్టిముక్కుల నరేందర్, హరికృష్ణ, విజేందర్, దేవేందర్ నాయక్, భాస్కర్ నాయక్, సురేష్, సింగారపు సుజిత్, పిడుగు రాము పాల్గొన్నారు.

మిర్చి పంట నష్టం వాటిల్లడంతో రైతు మృతి

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని దుర్గ భవాని తండ గ్రామపంచాయతీ శివారు భవన తండాకు చెందిన భూక్య శంకర్ (35) మిర్చి పంట నష్టం వాటిల్లడంతో రైతు మృతి చెందినట్లు ఎస్సై కణుకుల క్రాంతి కిరణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకున్న కొద్దిపాటి వ్యవసాయ భూమిలో మిర్చి పంట సాగు చేస్తే తెగుళ్ల సోకడంతో అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన లాభం లేక పోవడంతో ఈ అప్పులు ఎలా పూడ్చాలి అంటూ అప్పుల బాధ తట్టు కోలేక అప్పులు తీర్చలేక తన ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాగా వెంటనే ప్రభుత్వ ఏరియా దవాఖానకు చికిత్స కోసం తరలించాలని అక్కడ చికిత్స పొం దుతూ మధ్యాహ్నం మృతి చెందాడని అన్నారు. మృతుడి తండ్రి భూక్య మాంగ్యా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన

నవతెలంగాణ-గూడూరు

నూతన గ్రామ పంచాయితీలు ఊట్ల, శ్రీ హనుమాన్ తండాలో గ్రామపంచాయతీల నిర్మాణానికి శుక్రవారం జెడ్పి కోఆప్షన్ మెంబర్ ఎండి కాసిం శంకుస్థాపన చేశారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీకి 20లక్షల నిధుల చొప్పున భవన నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఊట్ల సర్పంచ్ సపావాట్ రాజు, శ్రీ హనుమాన్ తండా సర్పంచ్ జాటోత్ జ్యోతిహుమ్లు, పంచాయతీరాజ్ శాఖ డీఈ రాజలింగం, ఏఈ యస్వంత్, ఊట్ల ఉప సర్పంచ్ శ్రీరాములు, ఉప సర్పంచ్ రమేష్, లింగాల చంద్రయ్య, సపావట్ ఈర్య, హాచ్చ, లింగ్య, లాల్య పాల్గొన్నారు.

పత్రిక స్వేచ్ఛ పై దాడిని ఖండించాలి : ఎస్‌ఎఫ్‌ఐ



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పత్రిక స్వేచ్ఛపై కేంద్ర ప్రభుత్వ దాడిని ఖండించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో నిరసన వ్యక్తం చేశారు. న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయంపై , 47 మంది జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులు దాడులకు పాల్పడిన తీరు దురదృష్టకరమని అన్నారు. కేసులను నమోదు చేస్తామని అరెస్టు చేసిన జర్నలిస్టులను భయభ్రాంతులకు గురి చేయడం ప్రజాస్వామ్య సంస్థల నిర్వీర్యమేనని అన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక చర్యలను మాను కోకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. జిల్లా నాయకులు వంశీ జిల్లా కమిటీ సభ్యులు సాయి రాజేష్, రాకేష్ ,రాజు, ఎస్‌ఎఫ్‌ఐ ఎస్సీ ఎస్టీహెచ్ఎం హాస్టల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కుమ్మరి రాజశేఖర్, రామ్ చరణ్, హాస్టల్ కమిటీ సభ్యులు శ్రీకష్ణ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం అక్టోబర్ 07 2023 www.navatelangana.com

పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-చిట్యాల



పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గిద్దెముత్తారం గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన వేముల రాజేశం తన పంట చేనులో పురుగుల మందు సేవించి అపస్మారగ స్థితికి వెళ్లాడు. పరిస్థితి గమనించిన చుట్టుపక్కల పంట చేను వారు వెంటనే 108లో ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమ ధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. పురుగుల మందు సేవించడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

సీఎం అల్పాహార పథకంతో...

మెరుగైన ఏకాగ్రత సాధ్యం

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- మన ఊరు మనబడి తో పాఠశాలల అభివృద్ధి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రారంభిస్తున్న సీఎం అల్పాహార పథకంతో పిల్లలకు పౌష్టికాహారం అందడంతోపాటు విద్యలో వారి ఏకాగ్రత మెరుగవుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ఎంపీఎస్ పాఠశాలలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి సీఎం అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అనేక కార్యక్రమాలను అమలు చేస్తూ విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగు పరుస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్ ,వర్క్ బుక్స్, నోట్ బుక్‌లను పంపిణీ చేస్తుందని తెలిపారు. గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలను గణనీయంగా పెంచివిద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన వసతులను కల్పిస్తున్నట్టు తెలిపారు. దుస్తులు, కాస్మోటిక్స్, డిజిటల్ క్లాస్ రూమ్స్, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలోని 438 ప్రభుత్వ పాఠశాలలో ఈ పథకాన్ని దసరా సెలవుల అనంతరం ప్రారంభిస్తున్నామన్నారు. పట్టణ ప్రాంతంలో అక్షయపాత్ర ద్వారా గ్రామీణ ప్రాంతంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్లకు అదనపు వేతనాలు అందించడం ద్వారా సీఎం అల్పాహార పథకాన్ని అమలు చేస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... మన ఊరు-మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు అబివృద్ధి చెందుతున్నాయని అన్నారు. తమిళనాడు లో 5వ తరగతి లోపు విద్యార్థులకు మాత్రమే అల్పాహార పథకం అందిస్తున్నారని, మన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు అల్పాహారం అందించాలని నిర్ణయించారని తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలలను అభివద్ధి చేస్తున్నామని, పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్ లో ఏర్పాటు, 12 రకాల మౌలిక వసతులు కల్పించామని అన్నారు. గతంలో ఉన్న 200 గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలను నేడు 1050 కు పెంచుకొని విద్యార్థులకు కార్పొరేట్‌స్థాయి విద్య అందిస్తున్నామని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో వారి వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రాణిసిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మార్కెట్ కమిటీ



చైర్మన్ లక్ష్మీనరసింహారావు, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్, జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఈఓ రాంకుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్‌కుమార్, డీఈఓ రాంకుమార్, కౌన్సిలర్లు ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

లక్ష్య సాధన కోసం కృషి చేయాలి



జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యసాధన కోసం నిర్విరామంగా విద్యార్థులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జంగేడు ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి విద్యార్థులకు వారి భవిష్యత్తు లక్ష్యాల గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల భవిష్యత్తులో ఏ రంగంలో ఎదగాలనుకుంటున్నారో వారి లక్ష్యాలను తెలుసుకొని, దానికి అనుగుణంగా గుర్తింపు కార్డులు అందిస్తున్నామని అన్నారు. జంగేడు ప్రభుత్వ పాఠశాలలోనే 201 విద్యార్థులతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, భవిష్యత్తులో జిల్లాలో ఉన్న 9725 మంది విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. ప్రతి శనివారం ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్లు వివిధ రంగాలలో విజయం సాధించిన వారితో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తు న్నామని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ... విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులకు లక్ష్యాలను గుర్తు చేస్తూ వారిని సరైన మార్గంలో నడపడంలో ఈ వినూత్న కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులకు సమాజం పట్ల ప్రభుత్వ విధానాలు మన చరిత్ర పట్ల అవగాహన కల్పించేందుకు మంచి పాలసీల పట్ల చర్చ జరిగేందుకు దోహదపడు తుందన్నారు.

పేద ప్రజలకు వరం జిల్లా ప్రధాన ఆస్పత్రి

పేద ప్రజలకు వరంలా జిల్లా ప్రధాన ఆస్పత్రిలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని వసతులతో అభివృద్ధి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి బ్లడ్ ప్లేట్లెట్స్ వేరు చేసే యంత్రం,పేషెంట్ సహయకులు వేచి ఉండే గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో అవసరమైన అన్ని వసతులు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేం



దుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఆస్పత్రికొచ్చే పేషెంట్ల సహాయకుల కోసం రూ.37 లక్షలతో ప్రత్యేక గదిని నిర్మించామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.... జిల్లాలో డెంగ్యూ కేసులు అధికమవుతున్నాయని, ప్రజలకు సత్వర వైద్య చికిత్సలు అందించేందుకు బ్లడ్ ప్లేట్‌లెట్స్ వేరు చేసే యంత్రం ఉపయోగపడుతుందని తెలిపారు. రోగుల సాహయకుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక షెడ్ లో మంచినీటి సౌకర్యం ఇతర అవసరమైన వసతులు కల్పిస్తామని అన్నారు. భూపాలపల్లి ఆసుపత్రిలో రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతుందని ప్రజలలో నమ్మకం కలుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సేవలు అందిస్తామని అన్నారు. అనంతరం ప్రభుత్వాస్పత్రికి చెందిన రోగుల కేసు షీట్లను ఆవిష్కరించారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-రేగొండ

గ్రామాల అభివృద్ధే సర్కార్ లక్ష్యం అని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం గోరుకొత్తపల్లి మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో ఆర్అండ్‌బి రోడ్డు వెంబడి సైడ్ డ్రైనేజీలకు రూ.50 లక్షలు, సుల్తాన్పూర్ గ్రామాల్లో ఆర్అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీలకు రూ.40 లక్షలు నిధులు మంజూరు కాగా శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.జంషెడ్ బేగ్ పేట, సుల్తాన్పూర్ గ్రామాల మధ్య లో లెవెల్ వంతెన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గోరుకొత్తపల్లి నూతన మండలంలో తాసిల్దార్ కార్యాలయానికి, ఒక కోటి 40 లక్షలు



నిధులు మంజూరు కాగా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం సర్పంచ్ సుదనబోయిన రజిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నేడు పల్లెలు పట్టణాలకు దీటుగా అభివద్ధి చెందుతున్నాయని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలు తెలంగాణ వైపు చూసేలా పరిపాలన కొనసాగుతుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని కులాల వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ రైతులు ఎలాంటి అధైర్యపడవద్దని రానున్న రోజుల్లో నిజమైన రైతులకు పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. 50 సంవత్సరాలుగా అసైన్డ్ భూములకు పట్టాలు రాక ఇబ్బంది పడుతున్న రైతులకు పట్టాలను ఇచ్చారని అన్నారు. యువతకు కెసిఆర్ కిట్లను, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ట్రైనీ కలెక్టర్ ఉమాశంకర్, ఆర్డీవో రమాదేవి, ఎంపీడీవో సురేందర్ తాసిల్దార్ రవి, ఎంపీపీ లక్ష్మి రవి, జెడ్పీటీసీ విజయముత్యం, ఎంపీటీసీ హమీద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మటక సంతోష్, సర్పంచులు పాత పెళ్లి సంతోష్, అంబాల చందు, ఐలయ్య నాయకులు తిరుపతిరావు, రాజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితులు అరెస్ట్

- 7కిలోల ఎండు గంజాయి, 2 సెల్‌ఫోన్‌లు స్వాధీనం

నవతెలంగాణ-భూపాలపల్లి

గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసి వారి నుండి 7.44 కేజీల ఎండు గంజాయితోపాటు, 2సెల్ ఫోన్‌లను స్వాధీనపరచుకున్నట్లు భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలిస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈనెల 5న భూపాలపల్లి పోలిస్ స్టేషన్ పరిధి రెండు వేరు వేరు ప్రదేశాలలో 5 ఇన్ క్లైన్ మైన్ పరిధిలో, జయశంకర్ పార్క్ వద్ద భారత్ గ్యాస్ గోదాం వద్ద తనిఖీ చేస్తుండగా జిల్లా కేంద్రానికి చెందిన కంది సాయికిరణ్, మండల కళ్యాణ్ కుమార్ ఇద్దరి నుంచి 7.44 కిలోల ఎండు గంజాయి లభించింది. ఎండు గంజాయితో పాటు వారి వద్ద ఉన్న 2 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలిస్తున్నామని ఎస్పీ తెలిపారు. విచారణలో మూడో వ్యక్తి తోట పవన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. గంజాయి విలువ మార్కెట్‌లో దాదాపు రూ.1,86,000 ఉంటుందని తెలిపారు. గంజాయి, ఇతర డ్రగ్స్ సంబంధిత సమాచారాన్ని ప్రజలు, యువత పోలీసులకు తెలపాలని కోరారు. భూపాలపల్లి డీఎస్పీ రాములు, సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్సైలు శ్రావణ్‌కుమార్, సంధ్యారాణి, స్వప్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

మరో చోట... ఇద్దరు అరెస్ట్

కాటారం : గంజాయి సేవిస్తున్న, సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు కాటారం ఎస్సై అభినవ్ తెలిపారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన సగ్గెం వంశీ, పెద్ది నిఖిల్ రాజు స్నేహితులు. కాగా పెద్ది నిఖిల్ రాజు ఇంటర్మీడియట్ పూర్తి చేసి ప్రస్తుతం ఇంటి వద్ద కాలిగా ఉంటూ గంజాయి సేవిస్తూ గంజాయి సరఫరా చేస్తూ సగ్గెం వంశీ కి అమ్ముతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వారి నుండి 180 గ్రాముల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లను స్వాదినం చేసుకొని కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు పేర్కొన్నారు. గంజాయి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపాలని అన్నారు. గంజాయి రవాణా చేసినా, తాగిరనా కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు.

మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

రానున్న ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అక్రమ మద్యం, గుడుంబా, గంజాయి, గ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్ల కరుణాకర్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఎస్పీ మాట్లాడారు. జిల్లాలో గుడుంబా, గంజాయి, అక్రమ మద్యం నిర్మూలనకు పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నియంత్రించాలని అన్నారు. ఎవరైనా గుడుంబా, నాటు సారా, తయారుచేసిన, కలిగి ఉన్న, రవాణా చేసిన, అమ్మిన, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా గుడుంబా, గంజాయి, అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతుంట పోలీస్, ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. గుడుంబా, గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులలో ఇతర రాష్ట్రాల నుంచి, గుడుంబా, గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం రవాణా కాకుండా పనిచేయాలన్నారు. వరంగల్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్, భూపాలపల్లి ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి శ్రీనివాస్, ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, భూపాలపల్లి డిఎస్పి ఏ. రాములు. కాటారం డీఎస్పీ జి రామ్‌మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా తయారుదారులపై కఠిన చర్యలు : ఎస్సై

మహాముత్తారం : గుడుంబా తయారుదారులు, వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సుధాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెగడపల్లి గ్రామపంచాయతీలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసు బృందాలతో గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రతి ఇంటిని తనిఖీ చేశారు. 800 లీటర్ల బెల్లం పానకం, గుడుంబా తయారీకి ఉపయోగించే పరికరాలను ధ్వంసం చేశారు. అనుమానాస్పద గ్రామంలో కొత్త వ్యక్తుల వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. మావోయిస్టు సిద్ధాంతాలకు ప్రజల్లో చోటు లేదని వారికి ఎవరు సహకరించొద్దని హెచ్చరించారు. గ్రామంలో గుడుంబా సారాయి వంటివి తయారీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

మిషన్ భగీరథ నీటి వృధాపై కాంగ్రెస్ నిరసన

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని ధర్మరావు, పేట మూల మలుపు వద్ద గత పది రోజులుగా మిషన్ భగీరథ పైపులైన్ పగిలి నీరు వృధాగా పోతుండడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గణపురం మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వ ర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ పది రోజులుగా నీరు వృథాగా పోతున్నా మిషన్ భగీరథ అధికారులు ఎవరు పట్టిం చుకోవడంలేదని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారిపై భారీ వాహనాలు వెళుతుండడంతో నీరు పైకి వచ్చి రోడ్లన్నీ బురదమయమవుతున్నాయని అన్నారు. వాహనదారులు పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండల కేంద్రంలో మిషన్ భగీరథ పైప్ లైన్లు నాణ్యత లోపంతో వేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడుతుందని ఆరోపించారు. అధికారులు స్పందించి ప్రధాన రహదారిపై పగిలిన పైప్ లైన్‌కు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఓరుగంటి కష్ణ గౌడ్, మామిండ్ల మల్లికార్జున గౌడ్, దూడపాక దుర్గయ్య, పల్లె దామోదర్ గౌడ్, పాష తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహారంతోనే ఏకాగ్రత...

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.


నవతెలంగాణ-గోవిందరావుపేట

పిల్లలకు పౌష్టికాహారంతోనే విద్యలో ఏకాగ్రత మెరుగు పడుతుందని, ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం గోవిందరావు పేట మండలం, పస్రా, నాగారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించి జిల్లా కల్టెకర్ మాట్లాడారు. అల్పాహార పథకాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు పరచాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు వెచ్చిస్తూ మౌళిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. జిల్లాలో మొదటి దశలో మన ఊరు- మన బడి కింద 125 పాఠశాలల్లో పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా జిల్లా కలెక్టర్ టిఫిన్ వడ్డించి వారితో కలిసి టిఫిన్ చేశారు. డీఈఓ, ఎంపీడీవో, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ఇన్‌చార్జి డీఎస్ వెంకన్న, డీఈఓ పాణిని, డీపీఓ వెంకయ్య, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడీఓ ప్రవీణ్, సీడీపీఓ మల్లీశ్వరి, సైన్స్ ఆఫీసర్ జయదేవ్, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పత్తి కొనుగోలు ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జిల్లాలో పత్తి పంట పారదర్శకంగా బయోమెట్రిక్ విధానం ద్వారా కొనుగోలు చేస్తున్నామని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లాలో పత్తి పంట కొనుగోలుపై సంబంధిత అధికారులతో ప్రగతిభవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే సీజన్లో బయోమెట్రిక్ ద్వారా మద్దతు ధరపై పత్తి కొనుగోలు ప్రక్రియ జరుగుతుందని, రైతులందరూ తప్పనిసరిగా పాస్ పుస్తకాలు ఆధార్ కార్డుతో అనుసంధానం చేసు కోవాలని సూచించారు. దీనిపై వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ప్రస్తుత వాన కాలంలో జిల్లాలోని 95 వేల ఎకరాలలో పత్తి సాగు చేశారని, మనకు దాదాపు 8 లక్షల క్విం టాళ్ల పత్తి దిగుబడి జరుగుతుందని, జిల్లాలో ఉన్న నాలుగు జిన్నింగ్ మిల్లులు కేంద్రాలుగా ఏర్పాటు చేసి మద్దతు ధర పై పత్తి కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ ప్రక్రియకు సంబంధించి రైతులకు రైతు వేదికల కేంద్రంగా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో పత్తి పంట సాగు చేసిన 52,000 మంది రైతులకు పంట కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చేందుకు షెడ్యూల్ రూపొం దించాలని అన్నారు. పంట ఎప్పుడు తీసుకురావాలి, ఏ నాణ్యతతో తీసుకొని రావాలనే విషయాలు పొందుపరిచిన కార్డు పంపిణీ చేయాలని సూచించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో సమానం చేసుకుంటూ రైతులకు మద్దతు ధర అదేలా మార్కెటింగ్ శాఖ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా మార్కెటింగ్ అధికారి కనక శేకర్, వ్యవసాయ శాఖ అధికారి విజయ భాస్కర్, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆశాల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

- 12వ రోజు ఆశాల రాస్తారోకో

నవతెలంగాణ - ములుగు

గత 12 రోజులుగా ఆశా వర్కర్ల సమస్యలపై సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం సమంజసం కాదని, ఆశాల హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి, జిల్లా ఉపాధ్యక్షురాలు చుంచు మంజుల ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ కోసం నిరంతరం పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డులు రావడానికి కారణమైన ఆశాలను చర్చలకు పిలిచి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పారితోషకాల జీవో రద్దు చేయాలని, కనీస వేతనాల జీవో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఇస్తున్న ఐఆర్ ఆశాలకు కూడా వర్తింప చేయాలని, హెల్త్ కార్డులు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ఏఎన్ఎం పోస్టుల్లో 30వెయిటేజీ మార్కులు కలపాలని, 32 రకాల రిజిస్టర్ లను ప్రభుత్వమే ప్రింట్ చేసి ఇవ్వాలని అన్నారు. ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్, మాదేవి, సుజాత, రజిత, రమ, లక్ష్మి మంజుల, ధనలక్ష్మి, విజయ, పాల్గొన్నారు.

ఏటూరునాగారం ఐటీడీఏ : న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ ఆశ వర్కర్లు 12వ రోజు సమ్మెలో భాగంగా శుక్రవారం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వం మా డిమాండ్లను పరిష్కరించాలంటూ నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావూద్ పాల్గొని మాట్లాడుతూ సమ్మె చేస్తున్నప్పటికీ సీఎం కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదో తెలుపాలన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు కూడా వారిపై ఎలాంటి కనికరం చూపడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే పలుమార్లు



ఏటూరునాగారాన్ని సందర్శించి కూడా ఆశాల సమస్యలపై స్పందించడం లేదన్నారు. ఎన్నికల సమయంలో వారి ఓట్లు అవసరం లేదని దావూద్ ప్రశ్నించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లు సరిత, వనజ, రాణి, భవాని, భాగ్యలక్ష్మి,సుమలత,స్వరూప, అరుణ పాల్గొన్నారు

ఆశాల డిమాండ్లు పరిష్కరించాలి : ఐద్వా

గోవిందరావుపేట : ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కారం రజిత అన్నరు. శుక్రవారం మండల కేంద్రంలో ఆశా వర్కర్ల శిబిరాన్ని ములుగు జిల్లా ఐద్వా సంఘం సభ్యులు సందర్శించి సంపూర్ణ సంఘీభావం తెలిపారు. అనంతరం కారం రజిత మాట్లాడుతూ తెలంగాణ ఆశ వర్కర్ల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేస్తున్నారని అఆన్నరు. చాలీచాలని జీత భత్యాలతో దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. వారికి పనికి తగ్గ వేతనాలు లేవని, నెలకు 18 వేల నికర జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించి తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. లేదంటే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా ఐద్వా ఉపాధ్యక్షురాలు జిమ్మ జ్యోతి మాట్లాడుతూ.. ప్రభుత్వం వీరికి ఉద్యోగపరంగా తగిన శిక్షణ ఇప్పించి చాలా రకాల రికార్డు వర్కులు, ఆన్లైన్ వర్కులు, షుగర్, బిపి, థైరాయిడ్ లాంటి పరీక్షలు వీరితో చేయిస్తున్నారని అన్నారు. వారికి తక్కువ జీతం ఇచ్చి చేతులు దులుపు కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఐద్వా ములుగు జిల్లా ఉపాధ్యక్షురాలు జిమ్మ జ్యోతి, మచ్చ సువర్ణ, సమ్మె బాధితులైన అరుణ్ కనకలక్ష్మి, చేల చంద్రకళ, గుంట జానకి చీమల రాధా భానోత్ రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : ఆశ వర్కర్లు నిర్వహించే సమ్మె భాగంగా 12వ రోజు శుక్రవారం బిక్షాటన చేస్తూ వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కొద్దిసేపు ప్రజా జీవనానికి రాకపోకలు నిలిచి అంతరాయం ఏర్పడింది. స్థానిక పోలీసులు వచ్చి రాస్తారోకో ను విరమింప చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు నాలి జయసుధ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఆశా వర్కర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కరోనా సమయంలో ఎంతో సేవ చేశామని, ఆశాల సేవలు అమోఘం అంటూ మెచ్చుకున్న ప్రభుత్వం 9750 జీతంతో సరిపెట్టిందన్నారు. చాలీచాలని జీతంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం రూ. 18000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన విరమించేది లేదని అన్నారు. మంకిడి రమాదేవి, కె నాగమణి, రజిని, రమాదేవి, పద్మ 20 మంది ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఆశ వర్కర్ మండల అధ్యక్షులు కుంచాల రాధిక ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. తాసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీ ద్వారా మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ధర్నా రాస్తారోకో చేపట్టారు. ఆశా వర్కర్లు తాటి పెళ్లి సాయి వేద లావణ్య తదితరులు పాల్గొన్నారు.

గుడిసెలను పక్కా ఇల్లుగా మార్చినంకనే ఇల్లు కట్టుకుంటా...

- జెడ్పీ చైర్‌పర్సన్,

ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

నవతెలంగాణ -ములుగు (కన్నాయిగూడెం)

ములుగు నియోజకవర్గంలోని అన్ని గుడిసెలను పక్కా ఇండ్లుగా మార్చిన తర్వాతనే తానుతన స్వంత ఇళ్లు ను నిర్మించుకుంటానని జెడ్పీ చైర్ పర్సన్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ములుగు జిల్లాకు నూతన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన లక్ష్మణ్ రావు, బడే నాగజ్యోతి శుక్రవారం కన్నాయిగూడెం మండలంలో పర్యటించారు. మండల అధ్యక్షులు సబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో 600 ద్విచక్ర వాహనాలతో సుమారు పది కిలోమీటర్ల మేర ఏటూరు, సింగారం, చింత గూడెం, ముప్పనపల్లి బుట్టాయిగూడెం, గుర్రేవుల, తుపాకుల గూడెం గ్రామాల మీదుగా బారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె ప్రసంగించారు. ఆరు గ్యారంటీగా అంటూ తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులవి బూటకపు మాటలన్నారు. బీఆర్ఎస్ ఎన్నో సంవత్సరాలుగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ కాపీ కొడుతున్నదని విమర్శించారు. తనది కుటుంబమని , గత పది సంవత్సరాల క్రితం గ్రామాలను ప్రస్తుతం ఇప్పుడు ఉన్న గ్రామాలను పోల్చుకుంటే బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి కళ్ళకు కట్టి నట్టు కనిపిస్తోందన్నారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి కెసిఆర్ అని, అందుకే ప్రజలకు పారదర్శకంగా ఎటువంటి దళారీలు లేకుండా సంక్షేమ పథకాలను నేరుగా అందిస్తున్నారని అన్నారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తెలంగాణ రోడ్ల భవనాల అభివద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, పల్ల బుచ్చయ్య, వాలియాబీ, పోదేం కష్ణ ప్రసాద్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



సొంత గూటికి ఎంపీటీసీ సుమలత రమేష్

పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం నర్సాపూర్ (పిఏ) ఎంపీటీసీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి శుక్రవారం సొంత గూటికి చేరారు. తాడ్వాయి మండలంలో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. ఈకార్యక్రమంలో రెడ్ కో చైర్మన్ వై సతీష్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేములపల్లి భిక్షపతి, మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, బంగారు సాంబయ్య, రజనీకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

మెపా జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్

నవతెలంగాణ-గణపురం



ఈనెల 8న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ముదిరాజ్‌ల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్‌ల ఆదేశాల మేరకు ఈనెల 8 తేదీన హైదరాబాదులో పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే ముదిరాజుల ఆత్మగౌరవ సభకు పార్టీలకతీతంగా వేలాదిగా ముదిరాజ్‌లు తరలిరావాలని బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ములుగు ఎమ్మెల్యేగా బడే నాగజ్యోతి గెలుపు ఖాయం

త్వరలో రెవెన్యూ డివిజన్‌గా ఏటూరునాగారం

జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా బడే నాగజ్యోతి గెలిస్తేనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని, దరిదాపుగా నాగజ్యోతి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మండలాల బూత్ లెవల్, వంద ఓట్లు ఇన్‌చార్జ్‌లు, గ్రామ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడమే లక్ష్యం అన్నారు. గృహలక్ష్మి పథకం కింద ఇచ్చిన మూడు వేల ఇల్లు కాకుండా ఇటీవల ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు పర్యటనలో మన జిల్లా అదనంగా రెండు వేలు ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. దళితబంధు కూడా అన్ని వర్గాల పేద వారికి ఇస్తామని తెలిపారు. ప్రతిపక్ష ఎమ్మెల్యే చేసిన అభివద్ధి ఏమిటో చూపాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. అతి త్వరలో మన ఏటూరు నాగారం రెవిన్యూ డివిజన్ కాబోతుందని లక్ష్మణ్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు.



పార్టీ నాయకులు, కార్యకర్తలే నా బలం

బీఆర్ఎస్ పార్టీలోని నాయకులు, కార్యకర్తలే నా బలమని, పేద వర్గానికి చెందిన నన్ను అశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని బడే నాగజ్యోతి కోరారు. డబ్బు సంచులతోని ఎవరు రాలేదని, కేవలం అభివృద్ధి పనులు, పథకాలతోనే ప్రజల్లోకి వెళ్తున్నట్లు ఆమె వివరించారు. బూత్ లెవల్, వంద ఓట్లకు ఏర్పాటు చేసిన ఇన్‌చార్జ్‌లు సమన్వయంతో పనిచేయాలని మూడు మండలాల ఇన్‌చార్జ్, రోడ్లు, భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు. బడే నాగజ్యోతిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, నాయకులు సర్దార్, మల్లారెడ్డి, ఖాజాపాషా, కూనూరు మహేష్, ప్రదీప్‌రావు, కోనేరు నగేష్, సలీం, ఫత్తె మహ్మద్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



టీచర్స్ ఫెడరేషన్ మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గణపురం

ఈ నెల 15 16 17 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 5వ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని డి టి ఎఫ్ జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా కార్యదర్శి ఘన్పూర్, రేగొండ మండలాల జోన్ బాధ్యులు ఎస్ వీరన్న ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగం పెను సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు, అందులో భాగంగానే నేడు జరుగుతున్న బదిలీల, ప్రమోషన్స్ ప్రక్రియ రోజుకో మలుపు తిరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యారంగం మీదనే ఈ ప్రభుత్వానికి స్పష్టత లేదని, బదిలీల ప్రక్రియలో నిర్దిష్టత లేని కారణంగా అనేక అపోహలు తలెత్తి చివరకు ఉపాధ్యాయులు కోర్టులను ఆశ్రయిస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వందలాది కేసులు కోర్టులో మగ్గి చివరికి ఈ ప్రక్రియ ఆగి పోయే స్థితికి వచ్చిందని పేర్కొన్నారు. ట్రాన్స్ఫర్ లలో కూడా స్పష్టత లేని కారణంగా బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయలేక ఒకవేళ చేస్తే పాఠశాలల్లో విద్యార్థులకు బోధన జరగని పరిస్థితిగా ఇరకాటంలో పడినట్లు అయిందని పేర్కొన్నారు. ఇప్పటికీ అనేకమంది ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ విడుదల కాక మగ్గిపోతున్నాయన్నారు, కనీసం 15% ఇవ్వాల్సిన మధ్యంతర భృతిని ఐదు శాతం ఇచ్చి చేతులు దులుపుకుందని దుయ్యబట్టారు. ప్రస్తుత ఈ సందర్భంలో జరిగే మన రాష్ట్ర మహాసభలు ఈ విద్యారంగ సంక్షోభానికి పరిష్కారం చూపడానికి దోహదపడుతాయని, అన్నారు. ఉపాధ్యాయులు అందరూ హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

సర్వసభ్య సమావేశానికి ఆసక్తి చూపని ప్రజాప్రతినిధులు

- ఫోరం లేక సమావేశం వాయిదా...

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రతి మూడు నెలలకు ఒక్కసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. 4-7-2019న సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. 9-9-2019న మొదటి సర్వసభ్య ప్రారంభించారు. మొదటి నుంచి 6-10-2023 నాటికి 18 సర్వసభ్య సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఒక్క సర్వసభ్య సమావేశానికి కూడా హాజరు కానీ (మల్లారం జిపి) సర్పంచ్ లు ఒక్కరైతే, రెండు మూడు సమావేశాలకు మాత్రమే పరిమితమైనవారు నాచారం, మల్లంపల్లి, ఆన్‌సాన్‌పల్లి, రుద్రారం, గ్రామాల సర్పంచ్‌లు ఉన్నారు. 18 సమావేశాలకు హాజరైన సర్పంచ్ ఒక్కరూ కూడా లేరు. శుక్రవారం జరగాల్సిన సమావేశం ఎంపీటీసీ సభ్యుల ఫోరమ్ లేక వాయిదా పడింది. ఫోరమ్ లేక వాయిదా పడటం ఇది రెండవసారి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాము కృషి చేస్తామని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశంలో గ్రామ సమస్యల పరిష్కారం కోసం తమ గళాన్ని వినిపిస్తామని చెప్పిన ప్రజాప్రతినిధులు సమావేశాలకు దుమ్మా కొట్టడం గమనార్హం. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఓటర్లను ఎన్నో ప్రలోభాలకు గురి చేసి ఓట్లు వేయించుకుని ప్రజాప్రతినిధులుగా గెలిచాక ప్రజా సమస్యలు, అభివద్ధిపై నిర్వహించే సమావేశాలకు ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడంపై మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమావేశాలకు హాజరు కానీ ప్రజాప్రతినిధులు గెలుపొందడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు.



ఎమ్మెల్సీ నిధులతో వీధిలైట్ల ఏర్పాటు

నవతెలంగాణ-చిట్యాల

ఎమ్మెల్సీ నిధులతో మండలంలోని అందుకు తండా గ్రామపంచాయతీ పరిధి అన్ని వాడలలో శుక్రవారం తెలంగాణ తొలి శాసనసభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి స్పెషల్ గ్రాండ్ ద్వారా 240 వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ సిద్దంకి భాస్కర్ తెలిపారు. గ్రామంలో వీధిలైట్లు లేవని గ్రామ పరిస్థితిని ఎమ్మెల్సీ మధుసూదనాచారికి వివరించగా స్పందించి మధుసూనాచారి 240 వీధిలైట్లను ఆయన గ్రామానికి అందించారని తెలిపారు గ్రామానికి ఎమ్మెల్సీ నిధుల నుండి వీధిలైట్లను అందించిన మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం వీధిలైట్లను గ్రామంలో బిగించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ హట్కర్ రజిత, ఎంపీటీసీ భూక్య సుజాత రాజ్‌నాయక్, గ్రామ వార్డు సభ్యులు భూక్య మోహన్, సంగ రాజేందర్, దురిశెట్టి శాంతా సుభాష్, అనబోయిన సారయ్య , గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యా మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 15, 16, 17 తేదీలలో జరగబోయే 5వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక (రజ తోత్సవ) మహాసభలు విజయ వంతం చేయాలని డెమొక్రటిక్ టీచర్ ఫెడరే షన్ మహాదేవపూర్ మండల శాఖ తరఫున శుక్రవారం వైద్య విజ్ఞానిక మహాసభల పోస్టర్ ను మండల విద్యా వనరుల కేంద్రంఎం ఆర్‌సిలో ఆవిష్కరించారు. నూతన విద్యా విధానం 2020, నేటి సమాజంలో రాజకీయ ఆర్థిక పరిస్థితులు, వ్యవసాయ రంగం రైతాంగ ఉద్యమాలు, ప్రభుత్వ పాలనలో ప్రజల హక్కులు, ప్రజాస్వామ్యంలో ప్రసార మాధ్యమాల పాత్ర, సాహిత్యం మహిళలు వివిధ అంశాల,మీద అధ్యయనం, చర్చ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వక్తలు డాక్టర్ వికాస్ గుప్తా ఢిల్లీ యూనివర్సిటీ అధ్యక్షులు, ఎన్ వేణుగోపాల్ గారు వీక్షణం సంపాదకులు జి హరగోపాల్ గారు హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ, డిటిఎఫ్ రాష్ట్ర జిల్లా మండల ప్రధాన బాధ్యులు సంస్కతిక విభాగం నుంచి అనేకమంది వక్తలు పాల్గొంటారన్నారు. మండల ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలనికోరారు. డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ జోనల్ బాధ్యులు తిరుపతి రెడ్డి, మహాదేవపూర్ మండల డిటిఎఫ్ అధ్యక్షులు మడక మధుగారు, మండల ప్రధాన కార్యదర్శి సారంగపాణి, ప్రభాకర్ రెడ్డి గారు, రాజు నాయక్, తిరుపతి రెడ్డి, శంకరయ్య, కళ్యాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న వర్ధంతి

నవతెలంగాణ-మల్హర్ రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో తెలంగాణ వడ్డెర సంఘము ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు,వడ్డెర ముద్దు బిడ్డ వడ్డే ఓబన్న వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా కుమారస్వామి మాట్లాడారు తెల్ల దొరల వెన్నులో వణుకు పుట్టించిన మన రేనాటి వీరుడు ఓబన్నని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘము మండల అధ్యక్షుడు చల్లా మహేందర్,ప్రధాన కార్యదర్శి బత్తుల కొటేష్,బత్తుల సమ్మయ్య,చల్లా ప్రశాంత్,మురళి,బాపు,నవీన్ పాల్గొన్నారు.



దళిత బంధులో దగాపడ్డ అర్హులు.. అనర్హులకు లబ్ది..

- దళితులు ర్యాలీగా వచ్చి

పంచాయతీ కార్యదర్శి కి వినతి

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని జాకారం గ్రామంలో దళిత బంధు విషయంలో న్యాయమైన అర్హుల కుటుంబాలకు అన్యాయం జరిగిందంటూ అనర్హులకు చోటు దక్కింది అంటు గ్రామంలోనీ దళితులు ర్యాలీ గా వచ్చి పంచాయతీ కార్యదర్శి కొండూరి కిషోర్ కుమార్ కు వినతిపత్రం అందించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల లో దళిత బంధు గహలక్ష్మి అర్హులైన దళితులకు అందకుండా ప్రజా ప్రతినిధులు, నాయకులు, వారితో ఉండే అనుచరులకు ఉద్యోగస్తులకు మాత్రమే ప్రభుత్వ పథకాలుఅందుతున్నాయనీ ,అసలైన నిరుపేద దళితులకు అన్యాయం జరిగిందని ని వారు ఆరోపించారు. ఇప్పటికైనా గ్రామసభలు ఏర్పాటు చేసి అర్హులైన దళిత పేద కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులు స్పందించాలని వారు అన్నారు. లేనిపక్షంలో ఈ పోరాటాన్ని మరింత ఉధతం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్యాల రాము, ఓరిగంటి సురేందర్ ప్రశాంత్ వసంత యశోద, దయాకర్, అంకుస్, సారయ్య మహేందర్, వెంకటేష్, కొర్నెల్, శ్రావణ్, సుధాకర్, శ్యాంబాబు, వీరితోపాటు 100మంది పాల్గొన్నారు.



దళిత మహిళలను వేధించడం మానుకోవాలి

నవతెలంగాణ-ములుగు

దళిత మహిళలను వేదించడం మానుకోవాలనీ సామాజిక న్యాయాధికా జిల్లా నాయకులు మంజి నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రం లో సామాజిక లంబాడా న్యాయ వేదిక సమావేశానికి ముఖ్య అతిథిగా శుక్రవారం హాజరైన అజ్మీరా మంజి నాయక్ మాట్లాడుతూ ములుగు పట్టణానికి చెందిన ఒక దళిత మహిళ దళిత బంధు పథకం అడిగినందుకు ఆమెను సంఘం జిల్లా అధ్యక్షురాలివా నీకు దళిత బంధు పథకం ఇవ్వం అంటూ రెడ్డి పై న ప్రకటన చేస్తావా నీకు ఎంతధైర్యం అంటూ బెదిరింపులకు గురి చేయడం మానుకోవాలని,లేకుంటే దళిత గిరిజన బహుజన శక్తుల తో నిరసన దీక్ష చేపడుతామని మంజి నాయక్ తెలిపారు.

ఆశా వర్కర్ల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ములుగు జిల్లాలో గల ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రముల పరిధిలోగల సబ్ సెంటర్ల లో కింద పేర్కొనబడిన గ్రామాలలో ఆశా వర్కర్లుగా పని చేయుటకు పదవ తరగతి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లేం అప్పయ్య శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు పదవ తరగతి పాసై ఆ గ్రామ వాస్తవ్యులై ఉండాలనీ,ఇదివరకు ఆశా వర్కర్లుగా పనిచేసి చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందనీ, అభ్యర్థులు తమ గ్రామ సర్పంచ్ నుండి నివాస ధ్రువీకరణ పత్రము తీసుకొని విద్యార్హతల సర్టిఫికెట్లు జత చేసి సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మెడికల్ అధికారికి ఈ నెల 9 నుండి 12 వరకు సమర్పించాలని అన్నారు. ఈ నియామకము ప్రాథమిక ఆరోగ్య కేంద్ర (హెచ్డిఎస్) కమిటీ ద్వారా జరుగునని, ఆలస్యంగా వచ్చిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోబడవనీ తెలిపారు. ఖాళీల వివరములు పిహెచ్సి ల వారిగా సబ్ సెంటర్ల వారిగా ఆయన వెల్లడించారు.రాయిని గూడెం పీహెచ్సీ పరిధిలోని కన్నాయిగూడెం, కాసిం దేవి పేట,జాకారం, చుంచుపల్లి పరిధిలోని వాడ గూడెం, రామక్కపేట్, మంగపేట పరిది చెరుపల్లి, అబ్బాయి గూడెం, కమలాపూర్ టిడిపి కాలనీ, ఎదిర పరిది తిప్పాపురం, నూగురు, మైతాపురం, కాటాపూర్ పరిది బీరెల్లి,కొశట్టివాయి,కాటాపూర్, రొయ్యూరు పరిది, చేల్వాక, అల్లం వారి ఘన్పూర్, ఏకే ఘన్పూర్, తాళ్లగడ్డ లో ఖాళీలను వివరించారు.



మహిళలు స్వచ్ఛంధ సేవా సంస్థల శిక్షణతో నైపుణ్యం పెంచుకోవాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలు నాబార్డ్ మరియు వన సమాఖ్య స్వచ్ఛంద సంస్థల శిక్షణ నైపుణ్యంతో ఆర్థికంగా ఎదగాలని ఐటిడిఏ ఎటునాగారం పిఓ అంకిత్ ఐఏఎస్ అన్నారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం జరిగిన మహిళ స్వయం సహకార సంఘం సభ్యులను జీవనోపాదుల మెరుగుదల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐటీడీఏ పీవో అంకిత్ మరియు నాబార్డ్ డ్ డీ యం రవి పాల్గొన్నారు. నాబార్డ్ వన సమాఖ్య సహకారాలతో గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్ట్ నగర్, టపమంచ, తాడువాయి మండలంలో ఒడ్డుగూడెం,బొల్లెపల్లి గ్రామలలోని 120 మంది స్వయం సహకార సభ్యులకు శాస్త్రీయ తేనెటీగల పెంపకం-పెట్టెలలో తేనెటీగల నుండి సహజమైన స్వచ్ఛమైన తేనే ను తీయడం శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఓ అంకిత్ మాట్లాడుతూ వారం రోజులపాటుగా మీ యొక్క గ్రామంలోనే ఈ శిక్షణ తీసుకోవాలని సూచించారు. అలాగే ఫ్రూట్ ఫారం గ్రామంలోని వెజ్, నాన్ వెజ్ పచ్చళ్ళు తయారీ పై 15 రోజులు శిక్షణ తీసుకున్న గిరిజన ఎస్‌హెచ్‌జీ సభ్యులకు ప్రశంశా పత్రాలు 30 మందికి అందజేశారు. వారు తయారు చేసిన పచ్చళ్లను వప్రత్యక్షంగా చూశారు. వాటిని మేడారంలో నాబార్డ్ గ్రామ దుకాణాల్లోని మార్కెట్ చేసుకొనుటకు షాపును ఏర్పాటు చేస్తామన్నారు. గిరిజన ఎస్‌హెచ్‌జీ సభ్యులు నాబార్డ్ - వనసమాఖ్య స్వచ్ఛంద సంస్థల సహకారంతో అవసరమైన నైపుణ్యం, జీవనోపాదుల మెరుగుదల శిక్షణలు తీసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. నాబార్డ్ డీడీ ఎం రవి మాట్లాడుతూ తేనెటీగల పెంపకాన్ని నాలుగు గ్రూపులుగా శిక్షణ ఇస్తామన్నారు. గిరిజనులను తయారుచేసిన పచ్చళ్లను కూడా లైసెన్సులు తీసుకొని మార్కెట్ చేస్తామని అన్నారు. అవసరమైన రుణ సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్, కెనరా బ్యాంక్ మేనేజర్ పూర్ణచందర్, ఏ పీ యంనాగేశ్వరరావు, ట్రైనర్ అనూష, వనసమాఖ్య సంస్థ కోఆర్డినేటర్ గాందర్ల రమేష్, స్టాఫ్ పాల్గొన్నారు.

సివిల్ కానిస్టేబుల్‌కు ఎంపికైన అన్నారం గ్రామ యువకుడు దుర్గాప్రసాద్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామానికి చెందినపి దుర్గా ప్రసాద్ యాదవ్ ఎంపిక పట్లతల్లిదండ్రులతోపాటు గ్రామస్తులుసంతోషం వ్యక్తం చేస్తూమా గ్రామానికి తొలిసారిగాపోలీస్ శాఖలో ఉద్యోగం రావడంఅందులో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపిక కావడంపట్ల గ్రామస్తులతో పాటుసర్పంచిరమాదేవి చంద్రశేఖర్ ఎంపీటీసీమంచినీళ్ల దుర్గయ్యమరియు మండల యాదవ సంఘం అధ్యక్షులుఓదుల యాదవ్‌ఓదెల యాదవ్ గౌరవ అధ్యక్షులుకే లచ్చయ్య యాదవ్‌అభినందించారు

ఆరు గ్యారంటీ పథకాలపై ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గణపురం



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీ పథకాల అమలుపై శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తుక్కుగూడ లో జరిగిన విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీల పథకాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. గత మూడు రోజులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, వాణిజ్య సెల్ మండల అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ గుప్త, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ, యూత్ నాయకులు పోశాల మహేష్ గౌడ్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు గంధం ఓధాకర్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు దూడపాక దుర్గయ్య . మత్స్యశాఖ నెంబర్ పెండ్యాల శంకర్, బీసీ సెల్ కార్యదర్శి నేరెళ్ల రాజు, గ్రామ వైస్ ప్రెసిడెంట్ దిండు ప్రకాష్, సీనియర్ నాయకులు రామచంద్రు. యూత్ నాయకులు పసునూటి శంకర్. తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డును పరిశీలించిన డివిజన్ పంచాయతీ అధికారి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండలంలోని కుదు రుపల్లి గ్రామంలో25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు నాణ్యత పంపించిందనిగత నెలలో 11వ తేదీనజిల్లా కలెక్టర్‌కు కుదురుపల్లి గ్రామస్తులు చల్ల సమ్మిరెడి ఫిర్యాదు చేయడంతోకలెక్టర్ ఆదేశాల మేరకు డివిజనల్ పంచాయతీ అధికారి సుధీర్ కుమారు సందర్శించి రోడ్డును పరిశీ లించారు. తక్కువ సిమెంటుఎక్కువ ఇసుకతో సిసి రోడ్ నిర్మించడంతో అప్పుడే నాణ్యత లభించిందని సిమెంట్ రోడ్డు ఇరువైపులా మట్టి పోయలేదని పరిశీ లించారు. అక్కడే ఉన్నగ్రామ కార్యదర్శి పైరోడ్డు నిర్మాణంపై సీరియస్ అయ్యారు. పనులు చేసే వద్ద పిఆర్ ఇంజనీర్ ఉన్నారా అని అడుగగా ఎవరు లేరని సమ్మిరెడ్డి తెలిపారు కాంట్రాక్టర్ ఇంజనీర్ పైవిచారణ చేస్తానని డిఎల్పిఓ ఓ హామీ ఇచ్చారు .ఆయన వెంట గ్రామ కార్యదర్శి ఇంద్రసర్పంచి భర్తసమ్మయ్య ఉన్నారు

ప్రభుత్వం అండగా ఉంటుంది : పుట్ట

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని పెద్దపల్లి జెడ్పి చైర్మన్, మంథని బిఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారు.మండల కేంద్రమైన తాడిచెర్లలో ఉప్పు లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మతిచెందగా శుక్రవారం బాధిత కుటుంబాన్ని మదుకర్ పరామర్శించి,ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఓదార్చారు. అధైర్య పడవద్దు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు,సింగిల్ విండో డైరెక్టర్ మల్కా రాజేశ్వరరావు, నాయకులు రాఘవ రెడ్డి, మల్లేష్, బండి రణదీర్ రావు, సారయ్య, సత్తయ్య తాజొద్దీన్, యాదగిరి రావు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి కష్ణస్వామి గౌడ్ అనే గీతా కార్మికుడు శుక్రవారం అనారోగ్యంతో మతి చెందగా ఆయన కుటుంబానికి గణపురం గౌడ సంఘం ఆధ్వర్యంలో పదివేల రూపాయలను గౌడ సంఘం అధ్యక్షుడు మార్కు కొమురయ్య గౌడ్, సర్పంచ్ నారగని దేవేందర్‌గౌడ్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు.

నేడు గణపురంలో ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-గణపురం

నేడు గణపురం మండలంలో భూపాలపల్లి ఎమ్మెల్యే పర్యటన లో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తాడని భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మి నరసింహారావు తెలిపారు. 08.00 గంటలకు చెల్పూరు. గొల్లపల్లి. రవినగర్. అప్పయ్యపల్లి. ఘనపురం. కర్కపల్లి గ్రామాలలో పర్యటన ఉందని దీనికి మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు హాజరు కావాలన్నారు.

నిరుపేద విద్యార్థులకు అండగా జయశంకర్ ఫౌండేషన్

- జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

చదువు మధ్యలో మానేసిన పిల్లలకు అండగా ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ అండగా నిలుస్తున్నదని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి తెలిపారు. శుక్రవారం నవతెలంగాణతో చైర్మన్ అయిలి మారుతి మాట్లాడుతూ... ఆర్థిక పరిస్థితుల వల్ల మధ్యలో చదువు మానేసిన నిరుపేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు చదువుకోవాలనే ఉద్దేశంతో వారికి తోడ్పడుతున్నామని అన్నారు. మధ్యలో చదువు మానేసి కూలి పనికి వెళ్లే పిల్లలను షాపులలో,హొటల్లో పనిచేసే పిల్లలను, అమ్మానాన్న లేని పిల్లలను తమ ఫౌండేషన్ ద్వారా చదివించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. చదువుకోవాలని ఉంటే మా ఫౌండేషన్ వారిని ఆశ్రయించాలని అన్నారు. ఈ నెల 12 చివరి తేదీ ఉన్నందున విద్యార్థులు ఉంటే దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు 9391075767లో సంప్రదించాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | అక్టోబర్ 07, 2023 | www.navatelangana.com

బ్రహ్మోత్సవాల సందర్భంగా బహిరంగ వేలం



నవతెలంగాణ-రేగొండ

తిరుమలగిరి శివారుబుగు లోని గుట్టల్లో ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని జరిగే జాతర బ్రహ్మోత్సవముల సందర్భంగా వివిధ వేలముల కు తిరుమలగిరి గ్రామ పంచాయతీ వద్ద శుక్రవారం బహిరంగ వేలము నిర్వహించారు. కొబ్బరికాయలు,పూజ సామాగ్రి అమ్ముకోను హక్కునకు రూ. 1,45,000 లకు గత సంవత్సరం పాట 1,35,000 హెచ్చు పాట పడినారు, పుట్నాలు, పేలాలు అమ్ముకునే హక్కునకు రూ.4000గా గత సంవత్సరం పాట 3500 హెచ్చు పాట వచ్చింది. లడ్డు, పులిహోర ప్రసాదం అమ్ముకునే హక్కునకు సరైన పాట రానందున వాయిదా వేసినట్టు ఆలయ ఈవో బిల్ల శ్రీనివాస్ తెలిపారు. తిరిగి లడ్డు పులిహోర ప్రసాదం పాటను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ-ధర్మదాయ శాఖ పరిశీలకులు డి. అనిల్ కుమార్, ఆలయ చైర్మన్ కాడారి జనార్దన్, గ్రామ సర్పంచ్ కట్ల రాణి - మధుసూదన్, ఉప సర్పంచ్, సుంకరి మనోహర్, ఆలయ సిబ్బంది రవీందర్, సుధాకర్, గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాటదారులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ వేలం పాటలు నిర్వహిస్తున్న ఆలయ సిబ్బంది.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెలోనే...

నవతెలంగాణ-మహాదేవపూర్



మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదని మధ్యాహ్న భోజనం కార్మికుల యూనియన్ మహాదేవపూర్ మండల అధ్యక్షురాలు కల్వపల్లి శారద అన్నారు. మహాదేవపూర్ మండలంకేంద్రంలో శుక్రవారం రిలే నిరాహార దీక్షలో ఆమె పాల్గొని మాట్లాడుతూ 2022 మార్చి 15న ముఖ్యమంత్రి అసెంబ్లీలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రస్తుతం పొందుతున్న వేతనంపై అదనంగా రూ.2000 పెంచనున్నట్లు ప్రకటించారని, జీఓ 8ని విడుదల చేశారన్నారు. కానీ కార్మికులు పెరిగిన జీతం ఇంతవరకు ఇవ్వలేదని అనాఆనరు. పెండింగ్ బిల్లులు కూడా విడుదల కావడం లేదన్నారు. కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. పెరిగిన వేతనాలకు బడ్జెట్ కేటాయించిచెల్లించాలని, పెండింగ్ బిల్లులు, గుడ్లకు అదనంగా బడ్జెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త మెనూకి అదనపు బడ్జెట్ కేటాయించాలని, లేదంటే పాత మెనూ కొనసాగించాలని, ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే సమ్మెను విరమించేది లేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు మల్లమ్మ, పార్వతి, చిర్ర వెంకటమ్మ, షకీరా, సుజాత, పద్మ, కోట పద్మ ఈ. పోసక్క, సరోజన, లావణ్య, తదితరులు ఉన్నారు.

పెంచిన వేతనాలు ఇచ్చే వరకు సమ్మె...

నవతెలంగాణ- ములుగు

17వ రోజు సమ్మెలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని సమ్మె శిబిరం నుండి అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్లి వంట కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జరిగిన భిక్షాటన చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య పాల్గొని మాట్లాడుతూ 17 రోజులుగా సమ్మె చేస్తున్న సందర్భంలో ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసినట్లు ప్రకటించడం జరిగిందని, కానీ పెంచిన వేతనాలు ఇప్పటివరకు ఖాతాలలో జమ కాలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వచ్చిన వేతనాలను కార్మికుల ఖాతాలలో జమ చేసే వరకు సమ్మె కొనసాగుతుంది అన్నారు. వేతనం రూ. 10 000 అందిస్తేనే అల్పాహారం అందించడం జరుగుతుంది అన్నారు. ఏఐటియుసి నాయకులు ముత్యాల రాజు, జేరిపోతుల పైడిబాబు, శ్రీనివాస్ పాల్గొన్నవారు సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రమ, ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి, పోరెడ్డి ప్రమీల, ఫర్వీణ, ఉమాదేవి, లక్ష్మి ,రవీంద్ర, లలిత, రమ్యకష్ణ, రజిత, సూరమ్మ కౌసల్య లక్ష్మి భాగ్య పద్మ స్వరూప పద్మ సౌందర్య లక్ష్మి రజిత సునిత తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ చేసిన ఎంపీపీ, జెడ్పీటీసీ

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని చల్లగరిగా, గోపాలపురం, జూకల్, గుంటూరు పల్లి, గ్రామా లకు జూకల్ రైతు వేదికలో జెడ్పీటీసీ గొర్రె సాగర్, ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళ సంఘాలకు ఉచిత కుట్టుమిషన్లను శుక్రవారం పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతత్వంలో మహిళలు స్వశక్తితో పైకి రావాలనే ఉద్దేశంతో ఉచిత కుట్టుమిషన్లను పంపిణీనికార్యక్రమాన్ని చేపట్ట డం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియం చేసుకోవాలని అన్నా రు. అనంతరం ఆడపడుచులకు బతుకమ్మ పండుగ కానుకగా అందిస్తున్న బతు కమ్మ చీరలను పంపిణీ చేసారు. అనంతరం క్రీడా కిట్లను క్రీడాకారులకు అందించారు. పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఎంపిడిఓ రామయ్య, చల్లగారిగ సర్పంచ్ క ర్రే మంజుల అశోక్ రెడ్డి, పుట్ట పాక మహేందర్ జాంబుల తిరుపతి, సీసీ రమాదేవి పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ -మహాముత్తారం



మహాముత్తారం మండలం లోని స్తంభంపల్లి పీకే గ్రామపంచాయతీలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ప్రవేశపెట్టిన ఆడబిడ్డలకు బతుక మ్మ చీరల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ప్రారంభిమచారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జరపుల సంగీత, వార్డ్ మెంబర్ మేడిపల్లి సతీష్, గుండ్ల స్వరూప, రేషన్ డీలర్ జరుపల రాజు నాయక్, కార్యదర్శి అంబాల మొగిల, రైతు కన్వీనర్ చిర్ర లక్ష్మయ్య, మానేటి రమ, సీఏ గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సీఎం స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమాలు



నవతెలంగాణ-మల్హర్‌రావు



తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడానికి వారికి స్పోర్ట్స్ కిట్స్ అందజేస్తోంది. ఇందులో భాగంగా మండలంలోని ఎడ్లపల్లి, అడ్వాలపల్లి, వళ్లెంకుంట గ్రామాల్లోని గ్రామపంచాయతీల ఆవరణలో సీఎం స్పోర్ట్స్ కిట్స్ లను ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు,వార్డు నెంబర్లు,పంచాయతీ కార్యదర్శులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు,ఎంపిటిసి సభ్యులు, కార్యదర్శులు, వార్డు సభ్యులు, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డిపల్లిలో...

నవతెలంగాణ-గణపురం



మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం తెలంగాణ క్రీడా కిట్లను సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి. సర్పంచ్ ఒద్దుల విజయ, అశోక్ రెడ్డి. పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో క్రీడా నైపుణ్యాన్ని వెతికి తీసేందుకు ప్రభుత్వం తెలంగాణ క్రీడ కిట్లను అందిస్తుం దన్నారు. దీనిని ప్రతి ఒక్క క్రీడాకారులు సద్వినియోగ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కాంతాల సుజాత, మహిళా సంఘము సి ఏ సునీత, అంగన్వాడీ టీచర్ కోమలదేవి, ఆశ జమున పాల్గొన్నారు.

యువతకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్

నవతెలంగాణ -మహాముత్తారం



తెలంగాణ గ్రామీణ క్రీడాకారులు, యువత కు ప్రోత్సాహం అందించి పతక వేటలో సంకల్ప బలం అందించడమే లక్ష్యంగా యువతకు కెసిఆర్ స్పోర్ట్స్ కిట్స్ అందజేస్తున్నారని ఎంపీపీ రత్నం సుభద్ర, జెడ్పిటిసి లింగంపల్లి శారద అన్నారు. శుక్రవారం మహ ముత్తారం మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీ లలో పూర్తి చేయబడిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు మండల పరిషత్ అధ్యక్షులు రత్నం సుభద్ర, మరియు జిల్లా ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు లింగమల్ల శారద చేతుల మీదుగా క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు, తహసీల్దార్ యన్ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి యం. శ్రీనివాస్ రావు, ఏపిఓ మోరె కుమారస్వామి, సర్పంచ్‌లు బూసి దేవేందర్ రెడ్డి, నవీన్ కుమార్, రత్నం బక్కయ్య, విమల, కుడుముల లక్ష్మి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



విద్యార్థులకు క్రికెట్ కిట్లు పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

విద్యార్థులు క్రీడల్లో రాణించాలని గ్రామ సర్పంచ్ ఇరుకులపాటి పూర్ణచందర్రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో క్రికెట్ కిట్లను హై స్కూల్ విద్యార్థులకు సర్పంచ్ ఎంపీటీసీ కటుకూరి పద్మ నరేందర్, క్రికెట్ కిట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రవికుమార్, వార్డు సభ్యులు, హై స్కూల్ ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు కిట్లు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం సర్పంచ్ శ్రీపతిబాపు అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన గ్రామీణ క్రీడా ప్రాంగణంలోకి క్రీడాకారులను,క్రీడలను ప్రోత్సహిం చాలనే సదుద్దేశ్యంతో స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. దసరా క్రీడా కానుకలుగా టీ షర్ట్స్,వాలీబాల్,క్రికెట్ కిట్లు, వ్యాయామ వస్తువులు అందజేశారు. క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం తెలంగాణ యువతకు, క్రీడాకారులకు ఒక వరం లాంటిదని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. యువత ఆటలో రాణించినట్లు జీవిత లక్ష్యాన్ని చేరుకోవచ్చని అన్నారు. గ్రామ పంచాయతీ ద్వారా వ్యాయామ శాల పరికరాలు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉమ్మడి మండల స్థాయిలో దసరా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో తేదీలు ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్,వార్డు సభ్యులు కడార్ల శంకర్,గ్రామ కార్యదర్శి సమ్మయ్య,భరాస మండల యువజన అధ్యక్షులు అలీమ్ ఖాన్,జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ ఇబ్రహీం ఖాన్ తో పాటు యువకులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో బీహార్ మహిళ ప్రసవం

నవతెలంగాణ-వేలేరు



ఉపాధి నిమిత్తం వలస కూలీగా వచ్చిన బీహార్ మహిళకు పురిటి నొప్పులు వచ్చాయి. మండలంలోని మద్దెలగూడెంలో వలస కూలీగా వచ్చిన మహిళకు పురిటి నొప్పులు రావడంతో స్థానికులు అప్రమత్తమై 108కు సమాచారం అందించగా సిబ్బంది డెలివరీ కోసం హనుమకొండకు తరలి స్తుండగా మార్గమధ్యలో పురిటినొప్పులు ఎక్కువ కావడంతో ఇఆర్సిపి డాక్టర్ నవనీత్ సూచనలు మేరకు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ దినేష్ పైలట్ దయాకర్ సహాయంతో పేగు మెడకు చుట్టుకున్నా చాకచక్యంగా వ్యవహరించి సాధారణ ప్రసవం చేశారు. తదుపరి చికిత్స నిమిత్తం గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్ కు తరలించారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్పీఐ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులుగా మద్దిశెట్టి సామేల్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రివర్యులు ఆదేశాలు అనుసారంగా తెలంగాణ రాష్ట్ర ఆర్పీఐ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులుగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ చేతుల మీదుగా అధికారకంగా నియామక పత్రం అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా మద్దిశెట్టి సామెల్ మాట్లాడుతూనా మీద నమ్మకంతో భాద్యతలు ఇచ్చినటువంటి కేంద్ర సామాజిక శాఖ, న్యాయశాఖ మంత్రివర్యులు రాందాస్ అథవాలే, జాతీయ, రాష్ట్ర నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశీ సతీష్ కుమార్, రఘుముద్రి పీటర్, తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సరిగమల స్నేహలత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నప్రసాద్, తిరుమలమ్మ, గరిడేపల్లి రవి, కిన్నెర శేషు, ఊకే సాయి, కాలం రమేష్ భూక్యా గోపి నరేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి ఇండ్లకు భూమిపూజ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింతనెక్కొండ గ్రామంలో మన రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గహలక్ష్మి పథకంలో భాగంగా మంజూరైన లబ్ధిదారుల ఇండ్లకు శుక్రవారం సర్పంచ్ గటిక సుష్మ మహేష్ ముగ్గుపోసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పట్టాపురం ఏకాంతం, ఉప సర్పంచ్ దేవేందర్, తాశంశెట్టి రఘు, జీడి ప్రసాద్, ఎంపిటిసిలు కాత్రోజు మౌనిక, సుభాషిణి, వార్డు సభ్యులు జీడి గట్టయ్య, మడూరి రాజు, కాత్రోజు రాజు, వాసు, బొమ్మెర రాజు, దబ్బెట నాగరాజు, యాట సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ముదిరాజ్ కులానికి చెందిన కొప్పురాజుపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వరద రాజేశ్వర్‌రావు చేయి చేసుకోవడాన్ని ముదిరాజ్ సంఘం ప్రతినిధులు కొండా వెంకన్న తీవ్రంగా ఖండిస్తూ వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. లేనియెడల నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన మా ముదిరాజ్ సోదరుల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

తహశీల్దార్‌కు మెమోరాండం

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ ఉద్యోగ కుటుంబాలకు ఆదాయం సర్టిఫికెట్ జారీ చేయవద్దని దళిత సంఘం నాయకులు శుక్రవారం తహసిల్దార్ సుభాషినికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘం నాయకులు మంద సురేష్, మారపల్లి క్రాంతి కుమార్, మగ్గం సుమన్, నాగుల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న కుటుంబ సభ్యులకు ఆదాయం సర్టిఫికెట్ రెవెన్యూ అధికారులు జారీ చేశారని అన్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేయకుండా ఎలా సర్టిఫికెట్ జారీ చేశారని ప్రశ్నించారు. అక్రమంగా ఆదాయ సర్టిఫికెట్ జారీ చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని అన్నారు. ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ఆదాయ సర్టిఫికెట్ పొందిన కుటుంబాన్ని గుర్తించి క్రిమినల్ కేసు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాలని అధికారులను కోరారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ జిల్లా సంయుక్త కార్యదర్శిగా జయరాజ్

నవతెలంగాణ-పర్వతగిరి

నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీ గా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన గారే జయరాజ్ ను నియమిస్తున్నట్లు ఆ సంఘం జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య శుక్రవారం తెలిపారు. ఈ మేరకు వరంగల్ లో జరిగిన సమావేశంలో ఈ నియామక పత్రాన్ని జయరాజ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గారే జయరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈసమావేశంలో రాష్ట్ర నాయకులు మాంచలక్క, భాస్కర్, లక్ష్మి, బానోత్ జవహర్ లాల్, మురళీ కష్ణ, కోమట్ల శ్రీను, సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని జమాల్‌పురం, ఏబీతండా, టి.సోమారం గ్రామాల్లో శుక్రవారం రైతులకు పంట నష్ట పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు పిడుగు రేణుక, మాలోతు ప్రమీల గోపి నాయక్, సర్పంచ్ రాపాక రేణుక, వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్, రైతు సమన్వయ కమిటీ బాధ్యుడు బాల్య వెంకటరాజు, ఉప సర్పంచ్ శ్యామల వెంకట్రామరెడ్డి, భూక్యా వీరన్న నాయక్ తండా వాసులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని గ్రామపార్టీ అధ్యక్షులు లక్ష్మి నారాయణ, మాజీ ఎంపిటిసి మహ్మద్ అలీ, వార్డు సభ్యుడు రవి,బాబు నాయక్, డి.దేవేందర్, బైరబోయిన సంపత్, బైరబోయిన సదయ్య, ఉపేంద్ర, ఆకుల గోదారి, శ్రీనివాస్, పిడుగు రజిత, బండి బిక్షపతి పిడుగు రమేష్ కొల్లూరు సంపత్, బండి మల్లయ్య, భైరబోయిన శ్రీనివాస్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు మున్సిపాలిటీలు భరించాలి

నవతెలంగాణ-హనుమకొండ



మోడ్రన్ దోబీగాట్లకు బిల్లులు మున్సిపాలిటీలు భరించాలని, లాండ్రీ షాపులకు ప్రభుత్వం స్థలాలు ఇవ్వాలని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు తెలంగాణ రజక వత్తిదారుల సంఘం విజ్ఞప్తి చేసింది. పోతనగర్ లో స్మార్ట్ సిటీ ద్వారా నిర్మించిన మోడరన్ దోబిఘట్ ప్రారంభానికి విచ్చేసిన ముఖ్య అతిథి కేటిఆర్‌కు తెలంగాణ రజకవత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో నిర్మించనున్న 141 మోడరన్ దోబీగాట్లన్నింటికీ విద్యుత్తు బిల్లుల మొత్తం కూడా మున్సిపాలిటీ భరించే విధంగా జీవో ఇవ్వాలని కోరారు. కెటిఆర్ సానుకూలంగా స్పందిస్తూ అనుమతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు ఏదు నురి మదార్, కంచర్ల కుమారస్వామి, పాయిరాల రాములు, మైలారం వెంకటేశ్వర్లు, కె.బాబు, ఉల్లెంగల వెంకటేశ్వర్లు, జి.మానస, సబిత, పొట్లపల్లి రాజు, శ్రీధర్, ఉషయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన హసన్‌పర్తి నేతలు

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

వరంగల్ లో పలు అభివద్ధి కార్యక్రమ శంకుస్థాపనలకు విచ్చేసిన రాష్ట్ర ఐటి శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావును ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో ఆత్మకూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, 66వ డివిజన్ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్, కందుకూరి సాయి చందు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బండి రజినికర్, మాజీ కొత్తకొండ సుభాష్ గౌడ్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్,మండల పార్టీ యూత్ అధ్యక్షులు మేక భగవాన్ రెడ్డి,66వ డివిజన్ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు నల్ల కిరణ్,వెలిశెట్టి దినేష్ తదితరులున్నారు.

కాంగ్రెస్, బీజేపీ నేతల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-ఆత్మకూర్

ఐటీశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామరావు వస్తున్నారని ఎక్కడ అడుకుంటారో అని కాంగ్రెస్, బీజేపీ నేతలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. శుక్రవారం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో మండలంలోని జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కమలాపురం రమేష్, పరికరాల వాసు, బయ్య కుమారస్వామి, లల్లోట రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ రాజేందర్, ఇర్సడ్ల సదానందం, వెల్దే సదానందం, అల్వాల రవిలను ఎస్ఐ ప్రసాద్ ముందస్తు అరెస్టు చేశారు.

గీసుగొండ : బిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ నాయకులు, వారికి ప్రజల్లో వున్నా అభిమానం అంటే భయం అందుకనే ముందస్తు అరెస్టులు చేయిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆకుల రుద్రప్రసాద్ మండిపడ్డారు. జిల్లాలో కేటీఆర్ పర్యటన వుండటంతో ముందస్తుగా మండలంలోని కాంగ్రెస్ నాయకులను పోలీసులు కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు ఆకుల రుద్రప్రసాద్ ,ఉపాధ్యక్షుడు అభిలాష్,జిల్లా నాయకులు సుదర్శన్ తదితరులను బైండోవర్ చేశారు.

సమీకృత అభివృద్ధి... సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం

- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యత
- బతుకమ్మ చీరెలు... స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ
- ఆదర్శ గ్రామాలుగా పల్లెలు
- గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆరూరి శంకుస్థాపన



నవతెలంగాణ-హసన్‌పర్తి

సమీకృత అభివృద్ధి.. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమానికి సమప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. హసనపర్తి మండల పరిధిలోని అనంతసాగర్,మడిపల్లి గ్రామాల్లో రూ.12.70 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రతీ ఆడబిడ్డ ఆనందోత్సాహలతో జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వ కానుకగా ప్రతీ ఆడబిడ్డకు చీరలు పంపిణి చేస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మండల పరిధిలోని ఆడపడుచులకు బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్లను పంపిణి చేశారు. అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు వాటర్‌బాటిల్లు, టిఫిన్ బాక్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి ఆయా గ్రామాల ప్రజలు కోలాటాలు, డప్పు, చప్పుల్లు, డిజే పాటలతో నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ అన్ని మతాల పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగకు రాష్ట్రంలోని 18ఏళ్ళు నిండిన ఆడపడుచులందరికి చీరలు అందిస్తున్నదని తెలిపారు. గ్రామాలలోని యువతను క్రీడాలపట్ల ప్రోత్సహించాలని ప్రతీ గ్రామానికి స్పోర్ట్స్ కిట్లను అందిస్తున్నట్లు తెలిపారు. పల్లె ప్రగతితో గ్రామాల రూపు రేఖలు మారాయన్నారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే మార్గదర్శిగా సీఎం కేసీఆర్ నిలుపుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దండగలా ఉన్న వ్యవసాయాన్ని పండగలా మార్చిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. రైతుబంధు, భీమా, 24 గంటల కరెంట్, రైతు రుణమాఫీతో రైతులు ఆనందంగా రెండు పంటలు పండిస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభివద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పథకాల రూపకల్పన చేయడమే కాకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు చేస్తూ అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు, తర్వాత జరిగిన అభివద్ధి మన కళ్ళ ముందు కనిపిస్తోందని, పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లా వు ల లలితా యాదవ్, ఎంపీపీ కేతపాక సునీతరాజు, జడ్పీటీసీ రేణుకుంట్ల సునీతప్రసాద్, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి,అంచూరి విజయ్, జక్కు రమేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బండి రజిని కుమార్, సర్పంచులు అమిత జీవన్ రెడ్డి , చిర్రా సుమలత విజయ్, ఎంపీటీసీ ఆకుల ఇంద్రయ్య, ఉపసర్పంచ్‌లు రంజిత్,రామంచ సాయిలు, గ్రామపార్టీ అధ్యక్షులు సురేష్ ,రాజు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, కుల సంఘాల పెద్దలు, మహిళలు, అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలి

- బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మేకపోతుల నరేందర్

నవతెలంగాణ-నడికూడ



కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు బీసీలను చేస్తున్న మోసాలను అరికట్టాలంటే బీసీలమంతా ఐక్యం కావాలని మనకు సముచిత స్థానం కల్పిస్తున్న కాంగ్రెస్ వైపే మా మద్దతు అని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రథసారథి వ్యవస్థాపకులు మేకపోతుల నరేందర్ గౌడ్ అన్నారు. రైతు బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు వరికెల కిషన్‌రావు తండ్రి కొద్ది రోజుల క్రితం మృతి చెందగా శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేయడానికి వేరువేరుగా అనేక కార్యక్రమాలు చేపడుతూ ఒకరిపై ఒకరు బురద చల్లుతూ బీసీలను అణగదొక్కాలనే లక్ష్యంతో బీసీలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.

బీసీలమంతా ఐక్యమ త్యంతో రాహుల్ గాంధీ నేతత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా బీసీలమంతా ఏకం కావాలని వారు పిలుపు నిచ్చారు. అనంతరం గీసుకొండ ఎంపీపీ సౌజన్య గౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఎన్ని అసెంబ్లీ స్థానాలు కల్పించారో ప్రతి ఒక్క మహిళ గుర్తు చేసుకోవాలని దొరల పాలన కుటుంబ పాలనలో బీసీలు ఎంత బందిలైపోతున్నారని రాష్ట్రాన్ని పరిపాలించే స్థానంలో ఉన్న బీసీలు ఎందుకు వెనకంజలో ఉంటున్నారో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మాయమాటలలో పడి బీసీలను అంతా చిన్నాభిన్నం చేస్తూతన సామాజిక వర్గాలకే పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క రూ చెయ్యి కలిపి బీసీలంతా ఐక్యమై రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని బీసీలకు అంతా న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ వ్యవస్థాపక అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు సిద్దేశ్వర్, గీసుకొండ ఎంపీపీ సౌజన్య గౌడ్, బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శేఖర్, నాని, రైతు బీసీ సంఘం జిల్లా నాయకులు వరికిల కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల పట్ల చులకన భావం విడనాడాలి

- జిల్లా మహిళా సాధికారణ కేంద్రం కో-ఆర్డినేటర్ కళ్యాణి

నవతెలంగాణ-హసన్‌పర్తి



నవ సమాజంలో ఆడపిల్లల పట్ల చులకన బావం విడనాడి అందరిని సమదృష్టి తో చూడాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కళ్యాణి అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ-8వ కేంద్రంలో నిర్వహించిన బేటీ బచావో.. బేటీ పడావో అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణిస్తు న్నా రని అన్నారు. ఆడ, మగ తేడా లేకుండా ప్రభుత్వం అందరికి సమాన హక్కు లు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం అన్ని రంగాలలో పురుషులకు దీటుగా మహిళలు గొప్పగా రాణిస్తున్నారని అన్నారు. సమాజంలో లింగ వివక్ష లేకుండా ఆడ, మగ పిల్లలను సమదృష్టితో చూడాలన్నారు. గర్భనిర్ధారన పరీక్షల ద్వారా భ్రూణ హత్యలకు పాల్పడి సమాజంలో నేరస్తులుగా మిగిలిపోవద్దని హితవు పలికారు. ఆడపిల్లలను చదివించి వారి మంచి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్వరూప, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

చౌకబారు విమర్శలు మానుకోవాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-శాయంపేట



గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఇకనైనా వారు కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న చౌకబారు విమర్శలను మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని వసంతపూర్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల అభివద్ధి కోసం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ, వాటి గురించి ప్రజలకు వివరించారు.మహిళలు, భూమిలేని నిరుపేదలలో కాంగ్రెస్ పార్టీపై వస్తున్న అపూర్వ స్పందన చూసి వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి కాంగ్రెస్ పార్టీ ఇతర రాష్ట్రాలలో ఈ పథకాలు ఎందుకు ప్రవేశపెట్టడం లేదని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు 3 గంటల కరెంటు వస్తుందని చౌకబారు మాటలు మాట్లాడడం సరైంది కాదన్నారు. రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని, లేనిపక్షంలో రాబోయేరోజుల్లో ప్రజల చేతిలో గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు ఎండి.వలీహైదర్, హింగే భాస్కర్, మారపల్లి రవీందర్, దుబాసి కష్ణమూర్తి, చింతల రవిపాల్, మారపల్లి కట్టయ్య, భాస్కర్, రాజు, దామోదర్, జగన్, పల్లెబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన కేటీఆర్ పర్యటన

నవతెలంగాణ-సుబేదారి

శుక్రవారం కేటిఆర్ ఉదయం 10:45 గంటలకు హనుమకొండ ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్ కు చేరుకున్నారు. మంత్రి కేటీఆర్‌ను మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, శాసన మండలి డెప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, చీఫ్ విప్ వినయ్ భాస్కర్, నగర మేయర్ గుండు సుధారాణి, జెడ్పి చైర్మన్స్, ఎంపీ, ఎమ్మెల్ సిలు, ఎంఎల్ఏలు, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, ప్రజాప్రతినిధు లు తదితరులు స్వాగతం పలికారు. తదనంతరం హనుమకొండ, వరంగల్ లో సాఫిగా పర్యటన ను ముగించుకున్న కేటీఆర్ హైదరాబాద్ బయలుదేరారు.

అక్రమదారున్ని అడ్డుకున్న దళిత మహిళలు

నవతెలంగాణ-వేలేరు



మండలంలోని కన్నారం ఆవాసం ఇచ్చుల్లపల్లి దళిత మహిళలు ఎంతోకా లంగా వ్యవసాయం చేసుకుంటున్న సర్వేనెంబర్ 70 ,71 లోగల ప్రభుత్వ సీలింగ్ భూమిని పట్టాదారున్నని చెప్పుకొని వచ్చిన వ్యక్తిని ఇచ్చుల్లపల్లి దళిత మహిళలు అడ్డుకున్నారు. తమ తాత ముత్తాతల కానుండి ఇట్టి భూమిని సాగు చేసుకుంటూ బ్రతుకుతున్నామన్నారు. ఇటీవల మేమందరం కలిసి మళ్లీ ఉలువలు అల్లుకు న్నామని తెలిపారు.

50ఏళ్ల పైబడి ఇట్టి భూమిపై ఆధారపడి బతుకుతున్నామని తెలుపుతూ మరొక్కసారి ఇట్టి భూమిపై కన్ను వేసి పట్టాదారులమని చెప్పుకుం టూ ఎవరైనా వస్తే తగిన బుద్ధి చెప్తామని, మా భూముల జోలికొస్తే ఖబర్దార్, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. అడ్డుకున్నవారిలో మిడిదొడ్డి అంజలి, పుష్పాంజలి , ఏసమ్మ , నిర్మల, వేల్పుల నవరత్న తదితరులు ఉన్నారు.

కేటీఆర్ సభకు భారీ ర్యాలీ

- తరలివెళ్లిన 31వ డివిజన్ బీఆర్ఎస్ అభిమానులు

నవతెలంగాణ-హనుమకొండ



హన్మకొండ జిల్లా లో శుక్రవారం కేటీఆర్ పలు అభివృద్ధి పనులను శంకుస్థా పనలు, ప్రారంభోత్సవాలు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు వరంగల్‌కు విచ్చేసిన సంధ్భంగా హంటర్‌రోడ్ న్యూ శాయంపేట నుండి స్వచ్ఛందంగా బీఆర్‌యస్ కార్యకర్తలు, అభిమానులుభారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పలు పథకాలు ప్రతి ఇంటికి ఏదో రూపంలో లబ్ది పోంది ఉండడం తో అది మర్వలేక ఇల వారి సంగి భావాన్ని తెలిపారు. 31డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు పువ్వుల బోకేతో కేటీఆర్ కు స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మాజీ కూడా డైరెక్టర్ మాడిశెట్టి శివశెంకర్ తో పాటు డివిజన్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

డాక్టర్ మధుసూదన్‌కు అభినందనలు

నవతెలంగాణ-మట్టెవాడ



వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ప్రోగ్రామ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న డాక్టర్ చల్లా మధుసూదన్ పదోన్నతి పై భూపాలపల్లి వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నియమితులైన సందర్భంగా వరంగల్ జిల్లా టిఎన్జీవోస్ జి ల్లా అధ్యక్షులు గజ్జెల రామ్‌కిషన్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు మధుసూదన్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ప్రోగ్రాం ఆఫీసర్ గా పనిచేస్తూ పై అధికారుల మన్ననలు పొందిన డాక్టర్ చల్లా మధుసూదన్ పదోన్నతిపై భూపాలపల్లి డీఎంహెచ్‌ఓగా వెళ్లడం సంతోషదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షులు మురళీధర్ రెడ్డి, గద్దల రాజు, సిటీ అధ్యక్షులు వెలిశాల రాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి వంగ రవీందర్, త్రివేణి, రామకష్ణ, పాలకుర్తి మధు, మెడికల్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు మాడిశెట్టి శ్రీనివాస్, రజనీకాంత్, విద్యాసాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని గౌడకులస్తులు నిర్మిస్తున్న కంఠమేశ్వర స్వామీ గుడి, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు తన వంతు సహాయంగా రూ. 10,116 అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, ఎంపిటిసి మాడుగుల రాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, పుల్లూరి సారయ్య, రంగు వెంకన్న, తీగల వీరస్వామి, డైరెక్టర్ మడ్డి వెంకటేశ్వర్లు, దొనికేన దయాకర్, జనగం శ్రీను, కక్కెర్ల యకంబ్రం, బత్తిని రాజు, పుల్లూరి సమ్మయ్య, దొనికేన కుమారస్వామి, రంగు రఘు, పుల్లూరి రాజు, ఉరుగొండ కుమారస్వామి, చీకటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామంలో గ్రామ సర్పంచ్ మేకల రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ శుక్రవారం ప్రారంభించారు. గ్రామ ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముక్కెర సురేష్, వార్డుసభ్యులు, పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్, కరోబార్ శంకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ మహిళలు పాల్గొన్నారు.

యువతకు ఉజ్వల భవిష్యత్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ లోని శుక్రవారం ఐటీ మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు పర్యటనలో భాగంగా హనుమకొండ ప్రాంతీయ లైబ్రరీల డిజిటైజేషన్ ప్రాజెక్ట్ గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ ద్వారా చిత్రీకరించబడింది అల్వీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ వద్ద విధిస్తుంది. ఈ ప్రాజెక్ట్ కోసం రూ.1.8 కోట్ల వ్యయించబడింది. యువతలలో జ్ఞానము కోసం అత్యుత్సాహం ఉంది, వారికి పుస్తకాలు ఎక్కువగాక అందించడం కఠినంగా ఉంటుంది. లైబ్రరీలు, గ్రేటర్ వరంగల్, హనుమకొండ, ఖాజీపేట్ ప్రాంతాల్లో ఆదర్శ ఆర్ట్ డిజిటల్ లైబ్రరీలు వచ్చినవి, ఆర్‌ఆర్డీ పరివర్యాప్తంగా లైబ్రరీ భద్రతఇన్వెంటరీ మేనేజ్మెంట్ ను బలపడిస్తుంది లాంటి పదాలను తప్పించడం అనధికత పొరపాటును తప్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆల్వ్య డైరెక్టర్ విజయ్ తలశిల, మేనేజర్ వినిత లాల్, హెడ్ అనుపోజు , ప్రాజెక్ట్ మేనేజర్ ఇంజనీర్ వి.పవన్ కుమార్, నరసింహ, ప్రాంతీయ గ్రంథాలయ కార్యదర్శి అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ధర్మారెడ్డిని మహిళలే ఉరికిస్తున్నారు

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయచందర్‌రెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్

బిఆర్ఎస్ పార్టీ నాయకులకే దళిత బంధు,సంక్షేమ పథకాలు ఇస్తామని అంటున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి సిగ్గుండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆత్మకూరు మండలం చౌల్లపళ్ళి గ్రామంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో ఇంటింటికి బిజెపి నేతలు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందించిన అనేక సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్య కూడల్లా వద్ద డా. విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గత ఎన్నికల్లో నిరుద్యోగ భతి ఇస్తామని, దళితులకు మూడెకరాల వ్యవసాయ భూమి,డబుల్ బెడ్రూమ్ లు కట్టుకుంటే ఐదు లక్షలు ఇస్తామని,57 సంవత్సరాలకి పింఛన్లు ఇస్తామని చెప్పి 5సంవత్సరాల నుంచి చిల్లిగవ్వ ఇవ్వలేదన్నారు,రేషన్ కార్డులు ఇస్తామని సంవత్సరాలు గడుస్తున్నా ఇవ్వకపోవడంతో మండిపడుతున్న ప్రజలు పరకాల నియోజకవర్గంలోని ఏ గ్రామానికి పోయిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మహిళలే తరిమికొడుతున్నారని బీజేపీ ఇంచార్జి పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. రెండు పర్యాయాలు అధికారిమిస్తే ప్రజల సంక్షేమాన్ని మరిచి తన స్వార్థం కోసం బినామీ పేర్లతో నాసిరకు పనులు చేస్తూ కోట్లు దోచుకున్నారన్నారు.

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి దమ్ముంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు తెచ్చి అభివద్ధి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. పరకాల నియోజకవర్గంలో ఏ మండలం పోయిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మహిళలు నిలదీస్తున్నారని అది పతనానికి నిదర్శనం అన్నారు. బిజెపిని విమర్శిస్తే సహించేది లేదని విజయచందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, జిల్లా నాయకులు శ్రవణ్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుక్కమూడి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు పింగిలి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు పూజారి రవి, ఓబీసీ మండల అధ్యక్షులు వెల్దే సదానందం, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
9
మహబూబాబాద్
శనివారం | అక్టోబర్ 07, 2023 | www.navatelangana.com

రోడ్డు ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు



నవతెలంగాణ-గంగారం

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ జి.చంద్రమోహన్ ఆదేశాల మేరకు డిఎస్పి సత్యనారాయణ సూచనల ప్రకారం, గూడూరు సిఐ ఫణిధర్ ఆధ్వర్యంలో కొత్తగూడ ఎస్ఐ నగేష్, గంగారం ఎస్ఐ దిలీప్‌లు ఏజెన్సీ ప్రాంతమైన గంగారం, కొత్తగూడ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రమాదకరమైన ప్రాంతాలను గుర్తించి రోడ్డు ప్రమాదాలను నివారించడానికి 75000 రూపాయల విలువైన 32 రేడియం స్టిక్కర్స్ గల హెచ్చరిక, సూచిక బోర్డులను గంగారం, కొత్తగూడ పోలీస్ వారు కోదండరామ సేవా సమితి వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు సిఐ ఫణిధర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన రోడ్డు భద్రత గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, విధిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అందరు విధిగా హెల్మెట్స్, సీట్ బెల్ట్ ధరించాలని, సరైన వాహన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామాలయ చైర్మన్ సైప సురేష్, సేవ కమిటీ చైర్మన్ ప్రతాపనీ శ్రీకాంత్, కమిటీ సభ్యులు, సర్పంచ్ గోగ్గల సుగుణ, మాలే సతీష్, జనగం రామారావు, సైప రామచందర్, గందు రవి, నవీన్, పోలీస్ సిబ్బంది,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

దళితులకు ఏడు రకాల ద్రోహాలు : రాంమ్మూర్తి

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దళితులకు ఏడు రకాల ద్రోహాలు చేసిందని కెవిపిఎ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు శుక్రవారం మహబూబాబాద్ జిల్లా బేతుల్ గ్రామంలో కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం జెండా పాల్వాయి యాదగిరి ఎగరవేశారు. అనంతరం కార్యక్రమం ఉద్దేశించి కుల వక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళితులకు ఏడు రకాల ద్రోహాలకు పాల్పడిందని, రాజ్యాంగం సమీక్ష పేరిట రాజ్యాంగం రద్దుకు కుట్రలు చేస్తుందని, రిజర్వేషన్లు తొలగించడానికి ప్రభుత్వ రంగ సంస్థలని కారు చౌకగా అమ్ముతుందని రామ్మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో శేషం కిరణ్ మాజీ సర్పంచ్ గద్దపాటి మందుల మహేందర్, సంతోష్, జిలుక ఎల్లయ్య, సూదనబోయిన వెంకన్న, ఏర్పుల ప్రశాంత్, గంగుల రాములు, ఎస్కేయూసు ఖాదర్ బాబా, ఆదిముల ఉదయ్, ప్రతాప్, గౌని వెంకన్న, పాల్వాయి రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

- డాక్టర్స్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 7న (నేడు) డివిజన్ కేంద్రంలోని ఎల్‌వైఆర్ గార్డెన్‌లో బ్రాహ్మణ అఫీషియల్, ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రైవేటు డాక్టర్స్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ అఫీషియల్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్‌తో కలిసి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్. సుధాకర్ రావు రాష్ట్ర ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా ఉచిత మెగాహెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో గుండె పరీక్షలు, నరాలకు సంబంధించిన వ్యాధులు, క్యాన్సర్‌తో బాధపడుతున్న వారికి జనరల్ ఫిజీషియన్ లాంటి వ్యాధులతో చాలా రోజుల నుండి బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, విశిష్ట అతిథి ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ సుధాకర్ రావు, జిల్లా కలెక్టర్ శశాంక, డిఎంహెచ్ఓ అంబరీష్, బ్రాహ్మణ అఫీషియల్, ప్రొఫెషనల్ క్యాంప్ చైర్మన్ కామరాజు నరేందర్, జనగామ డిసిపి సీతారాంలు హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ మహేష్, బ్రాహ్మణ సంఘం డివిజన్ అధ్యక్షుడు కొలవజ్జుల రమేష్ శర్మ, మండల అధ్యక్షుడు ఓలేటి లక్ష్మణాచార్యులు, సంయుక్త కార్యదర్శి అలహరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

- సర్పంచ్ చింతకుంట్ల యాకన్న



నవతెలంగాణ-నెల్లికుదురు

విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ సర్పంచ్ చింతకుంట్ల యాకన్న, ఉప సర్పంచ్ చిరా యకాంతం గౌడ్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ఎంపీయుపిఎస్ పాఠశాలకు నూతనంగా వచ్చిన వెంకటేషులను శాలువతో ఘనంగా శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులు నిరుపేద కుటుంబం చెందిన వారిని ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి విద్యా కోసం స్లిప్ టెస్ట్ నిర్వహించి ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థి ఉన్నంత స్థాయికి ఎదిగే విధంగా ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు వార్డు సభ్యుడు బొల్లు మురళి, సీనియర్ నాయకులు నోముల వెంకన్న , పిడుగు యాకయ్య, ఎస్కే అజీమ్ పాషా, చింతకుంట్ల మహేష్, ఆశోద ప్రవీణ్, జెల్ల పరశురాములు, చింతకుంట్ల నాగ మురళి, ఉపాధ్యాయులు ఎండి రంజాన్ శ్యామ్ పాల్గొన్నారు.

ఘనంగా మురళి నాయక్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, జనహృదయనేత మానుకోట ముద్దుబిడ్డ డాక్టర్ భూక్య మురళి నాయక్ 55వ జన్మదిన వేడుకలు కేసముద్రం మండల అంబేద్కర్ సెంటర్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ భూక్య ఉమ మహబూబాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ హాజరుకాగా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేసంద్రం మండల కాంగ్రెస్ తరపున డాక్టర్ భూక్య మురళి నాయక్ హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ మండల పార్టీ అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, ఎంపీటీసీలు ధరావత్ బాలు నాయక్, అంబటి లక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అయ్యూబ్ ఖాన్, చిరగోని సారయ్య, పరాంకుశం శ్రీహరి అన్నపూర్ణ,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గంధసిరి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని దన్నసరి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కొండేటి శ్రీవాణి రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా స్థానిక పశు వైద్య అధికారి డాక్టర్ విజయ్ కుమార్ పాల్గొని పాడి రైతులకు పశుగ్రాసాల పెంపకం, దూడల పెంపకం, లింగ నిర్ధారణ వీర్యం ఎద లక్షణాలు గురించి రైతులకు వివరించారు. 67 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ కె.రఘువీర్,గోపాలమిత్రలు సుభాని సుధాకర్, పశు వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాడి రైతులు పాల్గొన్నారు.

బహుజనుల అభివృద్ధికై పాటుపడదాం

- బీఎస్పీ మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి గుగులోతు శేఖర్

నవతెలంగాణ-నెల్లికుదురు

బహుజనుల అభివృద్ధికై ప్రతి ఒక్కరం పాటు పడదామని బిఎస్పి పార్టీ మహబూబాద్ నియోజకవర్గ ఇన్చార్జి నాయకుడు గుగులోతు శేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు పేదలు పెరుగుతూనే ఉన్నారని ధనికుడు ధనికుడు అవుతున్నాడని పేదల అభివృద్ధి కోసం ఎవరు పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్నారు. పేదలు అభివృద్ధి చెందాలంటే అది బిఎస్పి పార్టీతోనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు ధనియాలు, సర్వర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-గూడూరు

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు శుక్రవారం మండలంలోని మాచర్ల గ్రామంలో హలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బతుకమ్మ చీరలు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది ప్రయోజకులయ్యారని అన్నారు. మచ్చర్ల గ్రామంలో 20 లక్షల సిసి రోడ్డు, అంగన్ వాడి భవనం రిపేరు, ప్రహరీ గోడ, బందెల దొడ్డి నిర్మాణానికి, గ్రామపంచాయతీ భవన మరమ్మతులకు 10. లక్షలతో, రెండు పడక గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్‌లను, గృహలక్ష్మి పట్టాలను, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పునెం మని చందన, ఎంపీటీసీ ఈసం ప్రసన్న కుమారి, జెడ్పి కోఆప్షన్ మెంబర్ ఎండి కాసిం, మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ



నవతెలంగాణ-పెద్దవంగర

రాబోయే శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పూర్తి ఏర్పాట్లతో పోలీస్ అధికారులు సంసిద్ధంగా ఉండాలని తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వర బాబు తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలపై ఆరా తీశారు. పోలీస్ సిబ్బంది విధులకు సంబంధించి పలు సూచనలు చేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, ఫిర్యాదు దారులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడటంతో పాటుగా, సమస్యలు సృష్టించే వారిని బైండోవర్ చేయాలన్నారు. గతంలో సమస్యలు సృష్టించిన వారిపై పూర్తి నిఘా ఉంచాలన్నారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె పరిష్కారానికి కృషి చేయాలి

నవతెలంగాణ-గార్ల

మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించి సమ్మె పరిష్కారానికి కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 9వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో జరుగుతున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.అసెంబ్లీ సాక్షిగా సిఎం కేసీఆర్ ప్రకటించిన 2 వేల రూపాయల వేతనాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 8 ప్రకారం వేతనాలు ఎరియర్స్‌తో చెల్లించాలని,కొత్త మెనూను సవరించి పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయ పాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వ వద్దని డిమాండ్ చేశారు. ప్రమాద భీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఏలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరం అయ్యేంతవరకూ కార్మికుల సమ్మెకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సంఘీభావం తెలిపిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు డి.రాములు, కృష్ణమూర్తి, సమ్మెలో పాల్గొన్న వారిలో పద్మ, రాజా, విజయలక్ష్మి, భూతమ్మ, ముత్తమ్మ, రమా, రేణుక, భారతమ్మ,సరిత,ఉమా తదితరులు ఉన్నారు.





డోర్నకల్/గార్ల : మధ్యాహ్న భోజన కార్మికులకు సిఎం కేసీఆర్ ఇచ్చిన వేతన పెంపుదల హామీలను తక్షణమే అమలు చేయాలని సిఐటియు డోర్నకల్ మండల కార్యదర్శి దాసరి మల్లేశం డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సమ్మె శుక్రవారం 9వ రోజుకు చేరుకున్న సందర్భంగా డోర్నకల్ మసీదు సెంటర్ లో చెవ్వులో పువ్వులు, ఖాళీ ప్లేట్లతో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. సమ్మె డిమాండ్‌లు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ సమ్మెకు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవితా, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా నాయకులు జి.సరోజ, కె.సంధ్య కుమారి సంఘీభావం తెలిపారు. సమ్మెలో పాల్గొన్న వారిలో ఆర్.ధనలక్ష్మి,పద్మ, యం.లక్ష్మి, దేవిక, జ్యోతి, పద్మ,గడ్డం దుర్గ, ఎస్.కె మైబ్బి,నాగమ్మ, ఉపేంద్ర,పద్మ, సీతమ్మ శ్రీదేవి, భద్రకాళి,సరోజన, అనిత, వెంకటరమణ నాగుల్ మీరా, ఉపేంద్ర, సుశీల, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు గడప గడపకూ కాంగ్రెస్

- సాధర స్వాగతం పలికి వెంట నడిచిన మహిళలు



నవతెలంగాణ-బయ్యారం

మండలంలో చేపట్టిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో రెండోరోజు శుక్రవారం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య పాల్గొని ప్రచారం నిర్వహించి రాబోవు రోజుల్లో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానుందని, కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు సాధ్యమన్నారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి స్థలంతో పాటుగా, ఐదు లక్షల రూపాయలు కేటా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు కంబాల ముసలయ్య, నాయిని నర్సింహా రెడ్డి, సర్పంచలు పోలేబోయిన వెంకటేశ్వర్లు, రమణమ్మ, ఎంపీటీసీ సనప సోమేష్, సొసైటీ డైరెక్టర్ కేతెమల్లు, ఉప సర్పంచ్ పాండు రాజు, నాయకులు పెద్దినేని వెంకటేశ్వర్లు, రాసమల్ల నాగేశ్వరరావు, నంధగిరి భద్రయ్య, పగడాల శ్రీనివాస్, పూసం రమేష్, బొగ్గారపు నాగేశ్వరరావు, పోతుగంటి సుమన్, లింగయ్య, అశోక్, సుధాకర్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, వెంకటేశ్వర్లు, సాంబశివ రావు, తగిర సత్తి రెడ్డి, రామకృష్ణ, కోడి అరుణ్, తునికిపాటి క్రాంతి, బానోత్ నాగరాజు, మందా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దళితుల అందరికీ దళిత బంద్ ఇవ్వాలంటూ ధర్నా

- భారీగా నిలిచిపోయిన వాహనాలు



నవతెలంగాణ-ఇనుగుర్తి

దళిత బంధు పథకాన్ని కొందరికి కాదు, అర్హులైన అందరికీ అందించాలని దళితులు కోరారు. రెక్కాడితే కానీ డొక్కాడని కడు నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న దళిత బంధు పథకాన్ని అందించకుండా పలుకుబడి ఆర్థికంగా ఉన్నవారికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయడం తగదని మండిపడ్డారు. మండల కేంద్రంలోని దళిత కుటుంబాలు శుక్రవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయం నుండి పెద్ద బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గ్రామంలోని దళితులు కేసముద్రం ,నెల్లికుదురు రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ తమ గ్రామంలోని పేద దళిత కుటుంబాలకు దళిత బంధు పథకం అందించాలని, లేదంటే ఒక్కరికి కూడా మంజూరు చేయవద్దంటూ అధికారులపై మండిపడ్డారు. దళితులు ఆర్థిక అభివృద్ధి చెందాలన్నా సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం అధికార పార్టీకి చెందిన నాయకులు సూచించిన వారికి మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. నిరుపేద కుటుంబాలకు అందించడం లేదని అధికార పార్టీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఇనుగుర్తి ఎస్ఐ కోకిల తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని అసంతృప్తి దారులకు నచ్చజెప్పి ధర్నాను సర్దుమనిగేలా చేసి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చేశారు. ఈ కార్యక్రమంలో సీదురు అనిల్, పప్పుల అంజి, ఎర్రం శ్రీను, నాగేల్లి సుధీర్, పచ్చల సరూప, నాగేల్లి సుభద్ర, పెనుమల్ల అనిత, నాగేల్లి వెంకన్న, సులోచన ,పప్పుల సువర్ణ, ఎర్రం సాగర్, కమటం యాకన్న, పప్పుల బిక్షం, బత్తుల రామచంద్రు, నాగేల్లి నిర్మల, నాగేల్లి యశోద, పప్పుల చెంచు,సీదురు మరియా, పగిడిపల్లి ప్రభుదాసు, గ్రామంలోని దళితులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



నవతెలంగాణ-బయ్యారం

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు రాష్ట్ర స్థాయి నిరవధిక సమ్మె చేపట్టడం జరిగింది. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో వేజెళ్ళ సైదులురావు భవనం నుండి ఆశ వర్కర్ల భారీ ర్యాలీగా వెళ్లి బస్టాండు సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వెన్ను మోహన్ అధ్యక్షతన సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, మండల కన్వీనర్ వల్లాల వెంకన్నలు పాల్గొని మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేటికీ అమలు చేయట్లేదని, కార్మిక చట్టాలను మారుస్తూ శ్రమ దోపిడీ జరుగుతుందని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ 18,000 నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్, హెల్త్ కార్డులు, సంక్షేమ పథకాలు అన్ని వర్తింపజేయాలని, అర్హులైన ఆశలకు ఏఎన్ఎం, జిఎన్ఎమ్ పోస్టులలో వెయిటేజీ మార్కులు నిర్ణయించాలని, పారితోషకం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని, పని భారం తగ్గించాలని, జాబ్ చార్ట్ ను విడుదల చేయాలని, 32 రకాల రిజిస్టర్స్ ను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వమే సప్లై చేయాలని, ప్రసూతి సెలవుల పై సర్క్యులర్ ను వెంటనే జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోలో ఆశా కార్యకర్తలు రమణ, సావిత్ర, వాణి, సరోజ, పద్మ, భూమిక, కాశమ్మ , లలిత, అరుణ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

జీవోఎంఎస్ నెంబర్ 3ను చట్టం చేయాలి

- ఆదివాసీ సంక్షేమ పరిషత్



నవతెలంగాణ-బయ్యారం

జీవో నెంబర్ 3 ను చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాలోని కొత్తగూడ నుండి బయ్యారం వరకు జిఓఎంఎస్ నెంబర్ 3 తో పాటు, 29 జీవోల్ని కలిపి చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించి తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగాఆదివాసి సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పూనెం శ్రీనివాస్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ద్వారా జీవో ఎంఎస్ నంబర్ 3ను కొట్టి వేయడంతో ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉత్సాహంగా ముందుకు వస్తున్న గిరిజనేతర ప్రభుత్వాలు మరి ఏజెన్సీ ప్రాంతంలోని 1/70 చట్టాన్ని అమలు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ను అడ్డుపెట్టుకొని సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకే ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తున్నామని చెప్పుకునే మీరుమరి ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీల చట్టాన్ని అమలు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు ధనసరి రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు తాటి సుధాకర్, కార్యదర్శి మంకిడి సురేష్, పూనం జనార్ధన్, దారం నరేష్, గూడూరు మండల అధ్యక్షుడు దారం సాంబరాజు, బయ్యారం మండల ప్రధాన కార్యదర్శి వర్ష ప్రకాష్, రాజేష్, ఇర్ప రామారావు, కొటెం పుల్లయ్య, కొటెం రామారావు, చాట్ల సంపత్, పుసం శ్రీను, కొటెం విజయరావు, వజ్జ సురేష్, చింత శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ

నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, రెడ్డికుంట తండా సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రామచంద్రు తండాలో ఇంటింటికి కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలపై యూత్ నాయకులు ప్రచారం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్య పెడుతుందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేసీఆర్ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రజలకు సేవ చేయడం కోసమే విలాసవంతమైన జీవితాన్ని త్యాగం చేశారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు. పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు సమన్వయంతో పని చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, యూత్ నాయకులు జాటోత్ వెంకన్న నాయక్, వినోద్ గౌడ్, ఏదునూరి లక్ష్మణ్, ఆవుల సతీష్, రామ్ చరణ్, శ్యామ్, అశోక్, ప్రశాంత్, సతీష్, రాజేష్, సుధాకర్, లాలు పాల్గొన్నారు.

మైనర్ బాలికను అత్యాచారం చేసిన లాయర్‌ను కఠినంగా శిక్షించాలి

- ఐద్వా, సీపీఎం అధ్వర్యంలో నెహ్రూ సెంటర్ లో రాస్తారోకో



నవతెలంగాణ-గార్ల

డోర్నకల్ పట్టణంలో ఓ మైనర్ దళిత బాలిక పై అత్యాచారం చేసిన నిందితుడు లాయర్ రమేష్‌ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వా మండల అధ్యక్షురాలు ఆలవాల సత్యవతి, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. డోర్నకల్ లోని ఎస్.సి, బిసి కాలానికి చెందిన దళిత 14 సంవత్సరాల మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన లాయర్ రమేష్‌ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని నెహ్రూ సెంటర్‌లో ఐద్వా, సిపిఎం అధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోలో సిపిఎం, ఐద్వా నాయకులు ఎ.రామకృష్ణ, ఎస్.నాగరాజు, శ్రీను, బిక్షం, సాయి, సంపత్, నాగమణి, సుజాత, పద్మ పాల్గొనగా గార్ల సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ సంఘిభావం తెలిపారు.

నూతన విద్యా విధానం రద్దు చేయాలి

- నేతకాని రాకేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఈనెల 8న జరిగే అఖిల భారత విప్లవ విద్యార్థుల సమ్మేళనం జయప్రదం చేయాలని కోరుతూ పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్దేశించి పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం-2020ని రద్దు చేయాలని, విద్యా కార్పొరేటీరణ, కాషాయీకరణను వ్యతిరేకించాలని, శాశ్వత, గౌరవప్రదమైన ఉపాధి అవకాశాలు కల్పించాలని, శాస్త్రీయ, ప్రజాతంత్ర, కామన్ స్కూల్ విద్యా విధానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, మనోహర్, కావ్య, శ్రావణి, కళ్యాణి, వర్ష రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పట్టణ మహిళ అధ్యక్షురాలుగా ప్రభురాణి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రానికి చెందిన నర్సింగోజు ప్రభు రాణి ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆదేశానుసారం బీఆర్ఎస్ కేసముద్రం పట్టణ మహిళ అధ్యక్షురాలుగా నియమించారు. ఈ కార్యక్రమంలో ఓలం చంద్రమోహన్, మండల అధ్యక్షుడు నజీర్, ఎంపీటీసీ పోరం అధ్యక్షుడు సట్ల వెంకన్న, టౌన్ అధ్యక్షుడు వీరు నాయక్, ప్రధానకార్యదర్శి తారల వీరేష్ యాదవ్‌తోనుపునూరి వీరన్న, దేవేందర్, మహేందర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం రైతుల ఎదురుచూపులు

- రెండు నెలలు గడుస్తున్న అందని డబ్బులు

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పేరుతో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినప్పటికీ రైతులకు రుణమాఫీ డబ్బులు అందకపోవడంతో బ్యాంకుల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. మండలంలోని పాలకుర్తి తొర్రూరు సొసైటీలతో పాటు పంజాబ్ నేషనల్ బ్యాంకు, ఏపీజీవీబీ బ్యాంకుల్లో రైతుల ఖాతాలో రుణమాఫీ డబ్బులు జమ చేసి రెండు నెలలు గడుస్తున్నప్పటికీ రుణమాఫీ డబ్బులు తీసుకునేందుకు రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. రుణ మాఫీ డబ్బుల కోసం వెళ్లిన రైతులకు నేరుగా డబ్బులు ఇవ్వకుండా రెన్యువల్ పేరుతో ఇదే అదునుగా బ్యాంకు అధికారులు తమ బకాయిలను జమ చేసుకోవడంతో రైతులు నిరాశ, నిస్పృహలకు గురవుచున్నారు. రెండు నెలలుగా బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ రుణమాఫీ డబ్బులు చేతికందడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. రుణమాఫీ డబ్బుల కోసం బ్యాంకులకు వస్తున్న రైతుల నుండి బ్యాంకు అధికారులు రెన్యువల్ కోసం డాక్యుమెంట్లు తీసుకుంటున్నప్పటికీ రోజువారీగా వందల సంఖ్యలో రైతులు బ్యాంకులకు రావడంతో బ్యాంక్‌లో డాక్యుమెంట్లు తారుమారై, దొరకకుండా పోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఒక్కో రైతు రుణమాఫీ పొందేందుకు రెండు, మూడు సార్లు రెన్యువల్ కోసం డాక్యుమెంట్లు సమర్పించాల్సి వస్తుంది. రెండు నెలలుగా బ్యాంకుల చుట్టూ తిరుగుచున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు అధికారులు రెన్యువల్స్ కే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప ఖాతాల్లో జమ అయిన రుణమాఫీ చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. బ్యాంకులకు వందల సంఖ్యలో రైతులు రావడంతో రోజుకు 50 నుండి 100 మంది రైతుల వరకు రైతుల నుండి డాక్యుమెంట్లు తీసుకుంటున్నారని రైతులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతుల ఖాతాల్లో జమ అయిన రుణమాఫీ సొమ్మును నేరుగా రైతులకు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-గార్ల

బతుకమ్మ చీరలను గార్ల, పినిరెడ్డిగూడెం గ్రామపంచాయతీల కార్యాలయాల్లో శుక్రవారం సర్పంచుల చేతుల మీదుగా మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి ధనియాకుల రాజకుమారి,ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు, ఎంపీడీవో రవీందర్, పంచాయతీ కార్యదర్శులు కె.కుమారస్వామి, జి లలిత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : మండలంలోని వెల్లికట్టే గ్రామంలో జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ సర్పంచ్ పోసాని పుష్పలీల సంతోష్‌లతో కలిసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రభు, ఎంపీటీసీ బత్తుల మల్లమ్మ గ్రామ అధ్యక్షుడు తక్కల్లపల్లి దేవేందర్ రావు నాయకులు పోసాని రాములు, బత్తుల యాకయ్య, కొమ్ము రాములు, బందు కొమురయ్య, బందు శ్రీను, మాధవ రావు , గొల్లపెల్లి యాకయ్య,యూత్ నాయకులు వినయ్, శేఖర్, రాజు, కొమ్ము పద్మమహిళలు పాల్గొన్నారు.

నరసింహులపేట : ముంగిమడుగులో ముంగిమడుగు సర్పంచ్ మేరు శంకర్ గౌడ్ 160 బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. బతుకమ్మ చీరలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దొంతు రామ్మూర్తి, వీరమల్లు, వీరయ్య, పంచాయతీ కార్యదర్శి సాగర్, డీలర్ సామా నాయక్ మహిళలు పాల్గొన్నారు.